అక్షర విజేత

రిపోర్టర్లు కావలెను

బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్లు, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :342 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 05 -ఆగస్టు - 2025


## విశాఖలో రైల్వే జోన్‌కి అడుగులు - డెక్ భవనంలో కార్యాలయం

విశాఖలో దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలను పట్టాలెక్కించడానికి ప్రయత్నాలు

త్వరలో 'డెక్' భవనంలో కార్యకలాపాలు



అమరావతి : విశాఖలో దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలను త్వరితగతిన పట్టాలెక్కించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. తాతాల్కికంగా సిరిపురంలో వీఎంఆర్‌డీఏకు చెందిన డెక్ భవనంలో జోన్ జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఇటీవల జీఎం సందీప్ మాథుర్ భవనాన్ని పరిశీలించారు. త్వరలో ఫర్నిచర్, ఇంటీరియర్ పనులకు సంబంధించి టెండర్లు పిలవనున్నారు. 45 రోజుల్లోగా పూర్తి చేసి దసరా నాటికి జీఎం కార్యాలయాన్ని అధికారికంగా అందుబాటులోకి తీసుకు రానున్నట్లు సమాచారం. మిగతా..2లో

## ట్రంప్? సుంకాల దెబ్బతో ఆక్వా రంగం కుదేలు - నష్టాల్లో రొయ్య రైతులు

7 నుంచి అమల్లోకి అమెరికా 25 శాతం సుంకాలు

రొయ్యల ఎగుమతులు, ధరలపై పెను ప్రభావం



ఢిల్లి : ప్రతీకార సుంకాలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన తెంపరితనాన్ని నెగ్గించుకున్నారు. భారత్ దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇవి ఈ నెల 7 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో రొయ్యల ఎగుమతులు, ధరలపై తీవ్ర ప్రభావం పడనుంది. 'నష్టం వాటిల్లిన ప్రతిసారీ వచ్చే పంట బాగుంటుందన్న ఆశతో ఉన్నా, అమెరికా సుంకాల నేపథ్యంలో సాగు చేయాలంటే వెన్నులో వణుకు పుడుతోంది' అని ఏలూరు జిల్లా కొండంగికి చెందిన ఓ రొయ్యల రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నుంచి కష్టాలు : ఏప్రిల్‌లో ట్రంప్ తొలిసారి సుంకాలపై చేసిన ప్రకటనతో ఉమ్మడి పశ్చిమలోని ఆక్వా రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఒక్క రోజులో 100 కౌంటు కిలో మిగతా..2లో

## కవితకు షాక్ ఇచ్చి కోర్టు



- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోర్టు షాక్ ఇచ్చింది.
- రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు.
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని

హైదరాబాద్, ఆగస్ట్ 04: ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు.

# తప్పు మొత్తం కేసీఆర్ దే..

- మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు.
- గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు.
- రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు.



మిగతాది 2లో

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. ఆయన ఇవాళ (సోమవారం) మీడియాతో మాట్లాడారు.. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు. రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు.

### డిజైన్ మార్చారు..

తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని గతంలో నిర్ణయించినట్లు

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం.. జలదిగ్బంధంలో కీలక ప్రాంతాలు..

- హైదరాబాద్ నగరం కుండపోత వర్షంతో తడిసి ముద్దయింది.
- సిటీలోని పలు కీలక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.
- వందలాది మంది విద్యార్థులు, ప్రజలు ఎక్కడివారక్కడ చిక్కుకుపోయారు.
- జీహెచ్ఎంసీ, హైడ్రా అత్యవసర బృందాలను రంగంలోకి దించాయి.



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో కుండ పోత వర్షం కురుస్తోంది. సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. భాగ్యనగరంలోని అనేక ప్రాంతాలు భారీ ఎత్తున వర్షపు నీరు నిలిచిపోయింది. సెక్రటేరియట్ బస్టాప్ సిటీ సెంట్రల్ జోన్ నీట మునిగాయి. ట్యాంక్ బండ్-సెక్రటేరియట్ మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్ నగర్, నారాయణగూడ పరిసర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద నిలిచిపోయిన వర్షపు నీరు నిలిచి పోవడంతో.. ఖైరతాబాద్-పంజాగుట్ట మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఖైరతాబాద్ వాటర్ బోర్డు కార్యాలయం వెనుక ఓ ప్రైవేట్ స్కూల్ నీట మునిగింది. వందలాది మంది విద్యార్థులు. మిగతా..2లో

## ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్ల' బోర్డు ఏర్పాటు



- ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
- మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
- స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
- ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష

అమరావతి : ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి.

## సంతాన సాఫల్య కేంద్రాలలో అవకతవకలు





మిగతాది 2లో

అక్షరవిజేత, ప్రత్యేక ప్రతినిధి సి. హెచ్. ప్రతాప్ : ఇటీవలి కాలంలో సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడులు వంటి కారణాల వల్ల ఈ సమస్య తీవ్రంగా మారుతోంది. దీని పరిష్కారంగా చాలామంది ఫెర్టిలిటీ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. జీవితంలో ఒక ఆశను నెరవేర్చుకునేందుకు తమ పొదుపు సొమ్మునే ఖర్చు చేస్తూ ఈ కేంద్రాలను ఆశ్రయిస్తున్న దంపతులకు కొందరు వ్యాపారదారుల వ్యవహారం తీవ్ర నిరాశను కలిగిస్తోంది. ప్రైవేటు సంతాన సాఫల్య కేంద్రాలలో అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం, మితిమీరిన చార్జీలు వసూలు చేయడం, నైతికతలేని చికిత్సలు అందించడం గమనార్హం. విద్యార్థినుల నుంచి అనుమతి లేకుండానే అండాలను సేకరించడం, హార్మోన్ మందుల ద్వారా ఆరోగ్యాన్ని దెబ్బతీయడం వంటి చర్యలు అసహ్యంగా మారాయి. కొన్నిచోట్ల జీవకణాలను వాణిజ్య వస్తువులుగా మార్చి మధ్యవర్తుల ద్వారా గోప్యంగా విక్రయించడం జరుగుతోంది. ఇలాంటి వ్యవహారాల్లో చికిత్సలు ఫలించకపోతే బాధితులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా, సమస్యను వారి వ్యక్తిగత వైఫల్యంగా మలచి పంపించేస్తున్నారు. ఇది బాధాకరం. పర్యవేక్షణ సంస్థలు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఈ కేంద్రాలకు అడ్డు లేకుండా ప్రవర్తించే స్వేచ్ఛ దొరకుతోంది. ఇప్పటికే కొన్ని ప్రైవేటు కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ వైద్యులు, ఫార్మసీల సిబ్బందితో కలిసి జీవకణాల విక్రయం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఐయూఐ, ఐవీఎఫ్ పేర్లతో నిర్వహించే చికిత్సలు, అవి ఎలా పనిచేస్తాయన్న విషయాలపై చాలామంది దంపతులకు అవగాహన లేదు. కొంతమంది దంపతుల నుంచి మొదటివారిసార్లు జీవకణాలు తీసుకున్నట్టు చెప్పి, మూడవసారికి మాత్రం మరిచిపోయేలా చేసి, ఇతర దాతల జీవకణాలతో గర్భధారణ కలిగిస్తున్నారు. ఇది డిఎన్ఏ పరీక్షలో మాత్రమే బయటపడుతోంది. ఇటీవలి కాలంలో సికింద్రాబాద్‌లోని ఓ కేంద్రంపై ఇదే తరహా కేసు నమోదైంది. ఈ తరహా అక్రమాలు కేవలం వైద్య నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు %-% మానవ విలువలను క్షీణింపజేస్తున్నవని బయో నైతికత నిపుణులు హెచ్చరిస్తున్నారు. మహిళల శరీర భాగాలను వస్తువులుగా చూపడం, పేదరికాన్ని వాడుకొని వారిని కమర్షియల్ సరోగసీకి వాడుకోవడం మానవత్వాన్ని





## మందు బాబులకు గుడ్ న్యూస్



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.
- గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని నిర్ణయించారు.

అమరావతి, ఆగస్ట్ 04: రాష్ట్రంలో మద్యం పాలసీ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఆధారంగా ఈ కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనుంది. మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమనే విధంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో అల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించ వచ్చునని భావిస్తుంది. అంటే.. మద్యం కారణంగా పేదల ఇళ్లు, మిగతా..2లో

# రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు..

- రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోంమంత్రి
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
- ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు



ఢిల్లి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం గంటల వ్యవధిలోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై . మిగతా..2లో

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్

పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత

ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం

ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్ కు హితవు



ఢిల్లి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే



తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా

మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్

చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ

ఢిల్లి : దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. మిగతా..2లో

## సంతాన సాఫల్య కేంద్రాలలో అవకతవకలు

మసకబారుస్తోంది. ఇది మహిళల ఆత్మగౌరవాన్ని దిగజార్చే చర్య. ప్రేమ, త్యాగం, బంధం వంటి విలువలు ఈ వాణిజ్య ధోరణుల్లో కనుమరుగైపోతున్నాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిస్వార్థంగా (పారితోషికం లేకుండా) చేసే సరోగసీకి మాత్రమే అనుమతి ఇచ్చింది. ధనానికి ముడిపడి జరిగే సరోగసీకి నిషేధం విధించింది. దీనివల్ల మానవీయ విలువలకు గౌరవం చేకూరుతుంది. ఇది సమాజ శ్రేయస్సు దిశగా మంచి అడుగుగా భావించవచ్చు. కాబట్టి ప్రతి సంతాన సాఫల్య కేంద్రం ప్రభుత్వ అనుమతితో, స్పష్టమైన నిబంధనల ఆధారంగా నడవాలి. అర్హతలున్న వైద్యులు, అనుభవజ్ఞులైన సిబ్బంది మాత్రమే వ్యవహరించాలి. బాధితులకు పారదర్శకంగా సమాచారం ఇవ్వాలి. సర్రోగేట్‌గా పనిచేసే మహిళలపై ఎలాంటి ఒత్తిడిని కూడా సహించరాదు.జిల్లా స్థాయిలో ప్రభుత్వ %×ఎఫ్%  కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ సేవలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి వస్తాయి. ప్రైవేటు దోపిడికి అడ్డుకట్ట వేయవచ్చు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పదమైన కేంద్రాల గురించి ఆరోగ్యశాఖకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడంలో మొహమాటపడకూడదు.సంతానలేమి ఒక వ్యక్తిగత బాధ మాత్రమే కాదు %-% అది సమాజంలో మనుగడలో ఉన్న మానవతా విలువలపై ప్రశ్నలు వేస్తున్న సంకేతం. ఈ రంగంలో నైతికత, నిబంధనలు, పారదర్శకత, ప్రభుత్వ పర్యవేక్షణలు తప్పనిసరి. బాధితులకు న్యాయం, మహిళలకు గౌరవం, సమాజానికి మార్గదర్శనం అందించాలంటే ఈ చర్యలు అత్యవసరం.

## రాష్ట్రపతితో ప్రధాని, హెూంమంత్రి వరుస భేటీలు..

అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హెూంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరాడలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్ల' బోర్డు ఏర్పాటు

దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా 'నో అడ్మిషన్' అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం 'నో అడ్మిషన్' బోర్డును ప్రదర్శించింది. ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. "నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, 'మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్' అని తల్లిదండ్రులు బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి, చైనా మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం..
## జలదిగ్బంధంలో కీలక ప్రాంతాలు..

స్కూల్లోనే చిక్కుకుపోయారు. కుండపోత వర్షం కారణంగా నగరాల్లోని పలురోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. తెలుగు తల్లి ఫ్లైఓవర్, నారాయణగూడ ఫ్లైఓవర్ పై కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు నిలిచిపోయాయి. మ్యాన్ హెూల్స్ ప్రమాదకర రీతిలో పొంగిపొర్లుతున్నాయి. హిమాయత్ నగర్-నారాయణగూడ మార్గంలోనూ వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కాగా, నారాయణగూడ, హిమాయత్ నగర్, సోమాజిగూడ, పంజాగుట్ట, ఖైరతాబాద్ సహా అనేక లోతట్టు ప్రాంతాలకు సహాయక చర్యల కోసం హైడ్రా ప్రత్యేక బృందాలను పంపింది. అలాగే హైడ్రా టీమ్స్ బోట్లనూ సిద్ధం చేస్తున్నాయి. జీహెచ్ఎంసీ 350 మాన్సూన్ టీమ్స్ రంగంలోకి దించింది. లోతట్టు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. అధికారులంతా ఫీల్డ్‌లోకి రావాలంటూ ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## మందు బాబులకు గుడ్ న్యూస్

ఒళ్లు గుల్లా కాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో బార్లలో కూడా గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

### ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లు..

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15 శాతం, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30 శాతం రిజర్వేషన్ వారికి కల్పించాలని నిర్ణయించారు. అయితే స్పెషలిస్టుల అవసరాలతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆకాంక్షల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిజర్వేషన్లు కల్పించాలంటూ వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

## తప్పు మొత్తం కేసీఆర్ దే.. :మంత్రి ఉత్తమ్

మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందన్నారు. కానీ బీఆర్ఎస అధికారంలోకి వచ్చి స్థలాన్ని మార్చిందన్నారు. 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయ్యాక ఇష్టానుసారం డిజైన్లు మార్చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణం అన్నీ కేసీఆరే చేశారని స్పష్టం చేశారు. అప్పుడు సీఎం, నీటిపారుదల మంత్రి రెండు ఆయనే అని తెలిపారు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్ జరిగిందని, 2019లో పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

### విచారణలో ఏం ఉంది..

రాజకీయాల అంశాలతో సంబంధం లేకుండా పీసీ ఘోష్ కమిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. కమిషన్ 605 పేజీలతో కూడిన రిపోర్ట్‌ను ప్రభుత్వానికి ఇచ్చిందని చెప్పారు. రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసినట్లు పేర్కొన్నారు. నివేదికను 25 పేజీలకు కుదించి కమిటీ క్లుప్తంగా అందించిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో అనేక లోపాలున్నాయని %చీణూూ% కూడా చెప్పిందని స్పష్టం చేశారు. డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని స్పష్టం చేసిందని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## మహా మృత్యుకాల హెచ్చరిక!

ఉష్ణమండల అడవులను కాపాడుకోగలిగితేనే కర్బన ఉద్గారాలను తగ్గించి వాతావరణాన్ని రక్షించుకోగలుగుతామని తాజా అధ్యయనం ఒకటి స్పష్టీకరిస్తోంది. పర్యావరణ మార్పులకు కారణమవుతున్న మానవ చర్యలపై అది ఆందోళన వ్యక్తంచేస్తోంది. దాన్ని పట్టించుకోకపోతే నష్టపోయేది మనమే!భూమిపై 53.88 కోట్ల సంవత్సరాల క్రితం మొదలైన పేలియోజోయిక్ యుగంలో చివరి అంకమైన పెర్మియన్ దశ 29.89 కోట్ల సంవత్సరాల నుంచి 25.19 కోట్ల సంవత్సరాల మధ్య నడిచింది. పెర్మియన్ దశలోనే భూమిపై పాంజియా అనే మహా ఖండం ఏర్పడింది. పెర్మియన్ దశ తరవాత 25.2 కోట్ల ఏళ్ల నుంచి 24.7 కోట్ల ఏళ్ల వరకు తొలి ట్రయాసిక్ దశ నడిచింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై వాతావరణ ఉత్పాతం సంభవించింది. ఇంతవరకు భూమిపై అయిదుసార్లు జీవజాతులు అంతమైపోగా, వాటిలో ఒకటి ఈ కాలంలోనే సంభవించింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై 80శాతం జీవరాశులు అంతరించి పోయాయి. దీన్నే మహా మృత్యుకాలంగా పరిగణిస్తారు.

# రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజీ తరువాయి


పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

### ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి




ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

### మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?

"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కవితకు షాక్ ఇచ్చి కోర్టు

మొదటి పేజీ తరువాయి

ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో ట్రైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో



పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి.. గవర్నర్ వద్దకు పంపారు. ఈ బిల్లు ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు ఎదురు కాకుండా.. సీనియర్ న్యాయవాదుల సలహాను సైతం ఆయన స్వీకరించారు. అనంతరం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు ఈ బిల్లును పంపారు. అయితే ఈ బిల్లు ఆమోదం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆగస్ట్ 5వ తేదీన ధర్నా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. మరోవైపు ఈ బిల్లును ఆమోదించాలంటూ కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సోమవారం 72 గంటల దీక్షను తన అనుచరులతో కవిత చేపట్టారు. అయితే ఈ దీక్షకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె తన దీక్షను విరమించారు.

# విశాఖలో రైల్వే జోన్‌కి అడుగులు - డెక్ భవనంలో కార్యాలయం

మొదటి పేజీ తరువాయి

రెండు అంతస్తుల్లో ఏర్పాటు: ప్రస్తుతం ముడసర్లోవ ప్రాంతంలో జీఎం కార్యాలయం శాశ్వత భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అది పూర్తయ్యేలోపు 'డెక్' భవనం నుంచి సేవలు అందించనున్నారు. ఇందులో మొదట ఒక ఫ్లోర్‌ను పరిశీలించగా సరిపోదని భావించిన అధికారులు 2 ఫ్లోర్లను తీసుకోవాలని నిర్ణయించారు. దాదాపు 41,000 చదరపు అడుగుల స్థలాన్ని ఉపయోగించుకోనున్నారు. ఇందులోనే సుమారు 450 కార్లు, 600 ద్విచక్ర వాహనాలను నిలిపేలా పార్కింగ్ స్థలం ఉండడంతో ఈ భవనానికే ప్రాధాన్యమిచ్చారు. హెచ్‌వోడీల కార్యాలయాలు ఇక్కడే: జీఎం కార్యాలయంతో పాటు అనుబంధంగా 15 మంది ప్రిన్సిపల్ హెచ్‌వోడీల కార్యాలయాలు కూడా అక్కడే రానున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా జోన్ ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (పీసీఎంఈ)గా అమిత్‌గుప్తాను నియమిస్తూ రైల్వేబోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. కొద్ది రోజుల్లోనే టెలికాం, సివిల్, కమ్యునికేషన్ ఇతర విభాగాల ప్రిన్సిపల్ హెచ్‌వోడీల నియామకం చేపట్టనుంది. వీరికి అదనంగా మరో 30 మంది అధికారులు, 1000 మంది ఉద్యోగులు ఇందులో




కార్యకలాపాలు చేపట్టనున్నారు. గతంలో భువనేశ్వర్ కేంద్రంగా ఏర్పడిన తూర్పు కోస్తా జోన్ పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించడానికి ముందు 2 ఏళ్లపాటు తాత్కాలిక భవనంలోనే సాగింది. ఆ తర్వాత శాశ్వత భవనంలోకి తరలింది. అదే తరహాలో దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలు కూడా తాత్కాలిక భవనంలో కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా ఉద్యోగుల సర్దుబాటు, ఆస్తుల పంపకాలు చేపట్టాలి. ఆ తర్వాత పూర్తిస్థాయిలో జోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. క్షేత్రస్థాయి సిబ్బంది మారే అవకాశం: సవరించిన రైల్వేజోన్ డీపీఆర్‌కు రైల్వేబోర్డు ఇటీవల ఆంగీకారం తెలిపింది. అందులో కొత్తగా జీఎం పోస్టుకు తప్ప ఇతర పోస్టులపై స్పష్టత ఇవ్వలేదు. అయితే కొత్త జోన్ ప్రధాన కేంద్రం, విశాఖ డివిజన్‌కు సంబంధించిన సిబ్బంది కోసం చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఆయా సెక్షన్లలో ఎక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అక్కడే అన్న విధానంలో కేటాయించారు. కాని క్షేత్రస్థాయి సిబ్బందిని మార్చే అవకాశం ఉంది. అధికారుల కోసం నివాసాలను అద్దెకు తీసుకోవాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# ట్రంప్? సుంకాల దెబ్బతో ఆక్వా రంగం కుదేలు - నష్టాల్లో రొయ్య రైతులు

ధర రూ.260 నుంచి రూ.210కి పడిపోయింది. సుంకాల అమలు వాయిదా వేసినా ధర వేగంగా పెరగలేదు. ఆగస్టు నాటికి రూ.255కి చేరింది. అంటే దాదాపు పాత ధరలు రావడానికి మూడు నెలలు పట్టింది. ఏడు నుంచి సుంకాలు అమల్లోకి వస్తాయనే తాజా ప్రకటనతో కిలో రొయ్యల ధర రూ.40 వరకు పడిపోయింది. మినహాయింపు కోరతాం : సుంకాల నుంచి రొయ్య ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వకపోతే ఆక్వా రంగానికి మనుగడ ఉండదు. దీనిపై ఆక్వా రైతుల సంఘాల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పరిస్థితి వివరిస్తామని ఉమ్మడి జిల్లాల రొయ్యల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి గజపతిరాజు స్పష్టం చేశారు.

### మరోసారి ఆక్వా రంగానికి ట్రంప్? 'పోటు'- యాంటీ డంపింగ్ డ్యూటీ ఎంతంటే?

నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట, ముత్తుకూరు, తోటపల్లి



గూడూరు, వెంకటాచలం, మనుబోలు, విడవలూరు, అల్లూరు, కోవూరు రూరల్ తదితర మండలాల పరిధిలో 40వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఫిబ్రవరితో ప్రారంభమయ్యే సీజన్‌లో 80 శాతం విస్తీర్ణంలో వనామీ, 20శాతం టైగర్ రొయ్యలు సాగు చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఉత్పత్తిలో 50 శాతానికిపైగా అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. ఏప్రిల్‌లో తొలిసారి అమెరికా 26 శాతం సుంకాలు విధించిన సమయంలో మార్కెట్‌లో ధరలు కుప్పకూలడంతో రైతులు రూ. లక్షల్లో నష్టపోయారు. ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కనీస ధర రూ. 220గా నిర్ణయించింది. అనంతరం సుంకాల పెంపును మూడు నెలలు వాయిదా వేశారు. పది శాతమే వసూలు చేస్తామని ప్రకటించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తద్వారా వనామీ వంద కౌంట్ ధర తిరిగి రూ. 230కి చేరింది. తిరిగి ఇప్పుడు : కొత్త పంట రావడంతో జూన్‌లో ధరలు తగ్గినా జులై మొదటి వారం నుంచి పెరుగుతూ రూ. 270 పలికింది. ట్రంప్ మళ్లీ సుంకాల భారం మోపడంతో కొన్ని గంటల్లో వనామీ వంద కౌంట్ ధర రూ. 230కి తగ్గింది. 25 శాతం సుంకాలతో పాటు జరిమానా విధించడంతో తమపై కిలోకు రూ. 40కి పైగా భారం పడుతోందని వ్యాపారులు, ఎగుమతిదారులు ధర తగ్గించేశారు. తగ్గిన ధరల ప్రకారం ఎకరాకు రూ. 40వేల చొప్పున ఆదాయం కోల్పోతామని రైతులు గత నెలలో ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# ప్రాణాలకు తెగించి...

అది ఇంగ్లాండ్‌లోని ప్రముఖ వైద్యకళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెరెమనీ. ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా వచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఓ సీనియర్ సర్జన్, ప్రొఫెసర్ తన స్వానుభవాన్ని ఇలా పంచుకున్నారు... 'నేను డాక్టరుగా ప్రాక్టీస్ ప్రారంభించిన తొలిరోజులవి. ఓ అర్ధరాత్రి మా ఇంటి తలుపులను ఎవరో తడుతున్న చప్పుడైంది. ఉలిక్కిపడి లేచి బయటికి వెళ్లేసరికి గుమ్మం ముందు కన్నీళ్లతో నడివయసు మహిళ. ఎవరని అడిగేలోపే "అయ్యా! నా కొడుకు చావుబతుకుల్లో ఉన్నాడు. వచ్చి కాపాడండి" అని ఏడుస్తోంది. ఆ తల్లి కన్నీళ్లని చూసి మనసు కదిలిపోయి వెంటనే బయల్దేరాను. బయటచూస్తే ఉరుములు మెరుపులతో కుండపోత వర్షమూ చలీ... దారంతా చీకటి. అయినా ఆమెను అనుసరించాను. ఎంతో కష్టపడి ఎట్టకేలకు వాళ్ల ఇంటికి చేరుకున్నాం. కొన్నాళ్ల క్రితమే తండ్రిని కోల్పోయిన ఆ బాలుడు తీవ్ర అస్వస్థతతో వణికిపోతున్నాడు. పరీక్షించి మందులు ఇచ్చాను. కొద్దిగా కోలుకున్నాక, ప్రాణాపాయం లేదని భరోసా ఇచ్చి బయల్దేరుతున్నాను. ఇంతలో ఆ తల్లి కృతజ్ఞతలు చెబుతూ నా చేతిలో కొంత డబ్బు పెట్టింది. వాళ్ల పరిస్థితి కళ్లారా చూశాక, డబ్బులు తీసుకోబుద్ధి కాలేదు. తరవాత తీసుకుంటానని చెప్పి తిరిగిచ్చేశాను. ఆ అబ్బాయి కోలుకునేవరకూ వెళ్లి చూసేవాణ్ని. వృత్తిజీవితంలో నాకది మరచిపోలేని అనుభవం. ప్రజలు దైవంతో సమానంగా గౌరవించే వృత్తి మనది' అంటూ ఉద్వేగంగా ప్రసంగాన్ని ముగించారు. వెంటనే వేదికపై ఉన్న ప్రధాని లాయిడ్ జార్జ్ లేచి ఆ ప్రొఫెసర్ చేతులను ముద్దు పెట్టుకున్నారు. 'నా బాల్యంలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న నన్ను ఒక వైద్యుడు ఇంటికొచ్చి చూసేవారు. ఆయనకు సరిగ్గా కృతజ్ఞతలు చెప్పుకోలేకపోయానని అమ్మ బాధపడేది. మీరు కాపాడింది నన్నే అనుకోండి' అన్నారు. ప్రధాన మంత్రిగా లాయిడ్ జార్జ్ ఒక ప్రసంగంలో చెప్పిన స్వానుభవాన్ని ఆధారంగా చేసుకుని అల్లిన కథ ఇది. వైద్య విద్యార్థుల్లో సేవాభావం పెంచడానికి, ప్రతిఫలాపేక్ష లేకుండా పనిచేయాలని చెప్పడానికి, వైద్యవృత్తి గొప్పదనాన్ని తెలియజేయడానికి దీన్ని తరచూ చెబుతుంటారు. దాదాపు వందేళ్ల



క్రితం దాకా ప్రపంచ దేశాలన్నిట్లోనూ వైద్యులు రోగుల ఇళ్లకు వెళ్లడం మామూలే. ప్రధాన నగరాల్లో తప్ప ఆస్పత్రులు అందుబాటులో ఉండేవి కావు. అలాగే రవాణా సాధనాలూ అంతగా అభివృద్ధి చెందలేదు. దాంతో వైద్యులే రోగుల ఇళ్లకు వెళ్లాల్సి వచ్చేది. మానవత్వం మూర్తీభవించిన మంచి వైద్యులు ఎందరో ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి వెళ్లి రోగుల ప్రాణాలను కాపాడేవారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, అంటువ్యాధులు ప్రబలినప్పుడు వారు చేసిన సేవలు వెలకట్టలేనివి. అలాంటి ఎందరో అజ్ఞాత వైద్యుల దయార్ద్ర హృదయాలకు ప్రతీకగా, నేటి విద్యార్థులకు ప్రేరణగా ఈ కథ ఎంతో ప్రాచుర్యం పొందింది.

# రెండు మొబైల్ షాప్ లో చోరీ





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట మండల గ్రామంలో మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ లక్ష్మీ మొబైల్స్ లో ఆదివారం రాత్రి ఒకటిన్నర సమయం మెదక్ వెళ్లే దారిలో ఒక మొబైల్ షాప్ లో దొంగతనంకు ప్రయత్నించగా అట్టి తాళాలు రాకపోవడంతో రెండున్నర సమయంలో శ్రీ లక్ష్మీ మొబైల్ లో దొంగతనం జరిగినట్లు సిసిపోటేజీల ఆధారంగా గుర్తించడం జరిగింది మొబైల్ షాప్ యజమాని బాలరాజు వివరాల ప్రకారం 25 వేల నగదు 6 మొబైల్స్ మరియు ఇతర మొబైల్ తగిన సామాగ్రి దొంగలించడం అని చెప్పడం జరిగింది సిసి ఫొటోస్ చూసిన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. కీమ్యా నాయక్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీ కి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్యా నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.

# ప్రజావాణి ఫిర్యాదు నిర్లక్ష్యం చేయవద్దు

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి -

జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్.




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య ఇప్పటివరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, మంత్రి నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టర్ కార్యాలయాని వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను వివరించారు. వచ్చే వారం లోగా దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొండి గౌరెల్లిలో ప్రతి ఇంటికి బిజెపి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం సోమవారం మొండి గౌరెల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది. 49,50 బూత్ అధ్యక్షులు కర్నాటి నరేష్, యెడల్లి సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ హాజరైనారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కోలన్ మల్ల రెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ తో కలిసి ఇల్లు ఇల్లు తిరిగి నరేంద్ర మోదీ నాయకత్వం లో బిజెపి ప్రభుత్వం గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, ఆంబోజి జగదీశ్ యాదవ్, కొండా మధుకర్ రెడ్డి, రాయకంటి విజయ్ కుమార్, నాయిని పాండు రంగా రెడ్డి, పుప్పాల శాంతి కుమార్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, మాధం జంగయ్య, దేవరకొండ ఈశ్వర్, కుంచారం సందీప్ రెడ్డి, గుడాల వెంకటేష్, కుంటి మల్లేష్ కొండాపురం నాగరాజు, రమేష్ ముదిరాజ్, లింగం, మండల లక్ష్మయ్య, కమ్మరి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్ అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా గతంలో అదనపు కలెక్టర్ గా పని చేసిన ఎం.వి.భూపాల్ రెడ్డి ఏసీబీ కేసులో అరెస్ట్ కావడంతో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ కి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగినది. ప్రస్తుతం ప్రతిమా సింగ్ మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ప్రభుత్వం హెచ్ఎండీఏ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీగా పని చేస్తున్న కె.చంద్రా రెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి సొంతకల నెరవేరుతుంది

ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి





**అక్షర విజేత,గీసుగోండ/హన్మకొండ :** హన్మకొండ జిల్లా గీసుగోండ మండలం కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం, శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి సోమవారం రోజు పరకాల ఎంఎల్ఏ రేవూరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్మట్ పల్లి లోఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ





ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే : గ్రామ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప

**టేక్మాల్ (అందోల్)అక్షర విజేత:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్ప పాటిల్, వినోద్ పాటిల్ కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. గ్రామంలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చడమే లక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన కొనియాడారు. ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని గ్రామ అధ్యక్షుడు ఉప్పు శంకరప్ప పాటిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ నర్సింలు, కమిటీ మెంబర్లు ముద్దపురం నాగప్ప, పెద్ద దుర్గన్నోల బాలయ్య, ముదిరాజ్ సంఘం, అధ్యక్షులు గోపాల్, ఎస్సీ సంఘం అధ్యక్షుడు గంగమొల్ల శంకరయ్య, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కసాల నాగభూషణం సోషల్ మీడియా కన్వీనర్ ఆందోల్ ధనుంజయ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తలారి మందిర్, కూనదొడ్డి బాలరాజ్, కంకర భూషణం,కంకర మొగులయ్య, దప్పు పీరయ్య, కంకర దాకయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు రాకేష్ రెడ్డి, అందోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు

దోమలతో కొట్టుమిట్టాడుతున్న పల్లె ప్రజలు




**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం గాండ్ల గూడెం గ్రామపంచాయతీలలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ఉన్నా కూడా వాటిని అధికారులు పట్టించు కోవడం లేదు అని. దోమలతో దుర్వాసనతో ఇబ్బందులకు గురి అవుతున్నామని. అసలే వర్షాకాలం దోమల కాటుకి. డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలి మరణించే అవకాశాలు ఉన్నాయని. మమ్మల్ని అనారోగ్యం పాలు కాకుండా చూడాలని.గుండెలు అరచేతిలో పెట్టుకుని భయంతో బతుకుతున్నామని. ప్రభుత్వాలు మారుతున్న మా బతుకులు మారడం లేదు అని చెత్త సేకరించడానికి ఉన్న ట్రాక్టర్లు చెత్తలోనే ఉంటున్నాయని. వారానికి ఒకసారి కూడా వాటిని వినియోగించడం లేదు అని. బిల్లులు చేపించుకోవడానికి తూతూ మంత్రంగా 15 రోజులు ఓసారి ట్రాక్టర్లు తిప్పుతున్నారని. నెలకు ఒకసారి కూడా బ్లీచింగ్ చల్లడం లేదుఅని.ఇకనైనా స్థానిక శాసనసభ్యులు ఈ అధికారుల తీరుపై దృష్టి సారించి.మమ్మల్ని అనారోగ్యం పాలు కాకుండా చూడాలని. పల్లె ప్రజలు వాపోతున్నారు.

# అంబేద్కర్ నగర్‌లో ?32 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే శ్రీగణేష్




**అక్షర విజేత హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ నిధులు 32 లక్షల రూపాయలతో మోండా (150) డివిజన్ , అంబేద్కర్ నగర్ లో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ వర్క్స్ పనులను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యవేక్షించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎన్నో ఏళ్లుగా వర్షాకాల సమయంలో పైనుంచి వచ్చే వాటర్ ఫ్లో వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరి ఆ ప్రాంత ప్రజలు బాగా ఇబ్బంది పడుతుండడంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి ఇటీవల పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి,త్వరితగతన పనులను పూర్తి చేసి ఈ వర్షాకాల సమయంలోనే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో పని చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఎన్నో ఏళ్ల తమ బాధలు తీరుతుండడంతో బస్తీ వాసులు ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, నాగేష్ యాదవ్, నర్సింగరావు మరియు బస్తీ వాసులు ఉన్నారు.

# జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

స్టిక్కర్ విధానాన్ని రద్దు చేయాలి.

టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జె.శ్రీనివాస్, ఇబ్రాహీంపట్నం డివిజన్ ప్రధాన పల్లాటి జగన్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జె.శ్రీనివాస్, ఇబ్రాహీంపట్నం డివిజన్ ప్రధాన పల్లాటి జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రాహీంపట్నం కేంద్రంలోని ఎన్.అర్ గార్డెన్ లో సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రాహీంపట్నం డివిజన్ కమిటి సమావేశం ప్రచార కమిటి కార్యదర్శి కందుకూరి నాగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పల్నాటి జగన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకొకసారి స్టికర్ వేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. అట్టి స్టిక్కర్ విధానాన్ని రద్దు చేసి నూతన అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అంతేగాక గత 4 సంవత్సరాల నుండి వివిధ పత్రిక సంస్థలలో జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి కూడ నూతన అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటి ఉపాధ్యక్షులు గుండెమోని శివ, జబ్బురు కుమార్, పంది శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎర్ర లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

10వ వార్డులో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆంగోత్ దేవి రెడ్యానాయక్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్ మీడియాతో మాట్లాడుతూ, 10వ వార్డులో మొత్తం 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, 23 ఇండ్లకు ప్రోసిడింగ్ అందజేశామని, 10 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చేయని అన్నారు. 2 ఇండ్లకు లెంత్ బీమ్ వరకు వచ్చాయని, 3 ఇండ్లకు ముగ్గులు వేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగోత్ రాజు నాయక్, రెడ్డి ఆనంద్ కుమార్, బజార్ శ్రీనివాస్, ఉమ్మెంతల మనీలా, రెడ్డి అపర్ణ, బోయ బాల్ రాజ్ తదితరులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ధరావత్ దీప భర్త కాట్రావత్ ప్రవీణ్, మూడవత్ దీప భర్త కాట్రావత్ రాము ఇండ్ల నిర్మాణాలు బేస్మిట్ లెవెల్ వరకు వచ్చాయని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. స్పీకర్ సహకారంతో 10వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యువత స్వయం కృషితో ఎదగాలి అని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ లు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణంలో తూలేకలన్ (పేత్తుల్ల) గ్రామానికి చెందిన గడలసాయి హనుమాన్ బార్బర్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలి అని యువత ఉపాధి అవకాశాలు పేంచుకోని చెడు మార్గంలో నడవకుండా ప్రభుత్వ ఉద్యగోలు వచ్చిన రాకున్నా ఉపాధి అవకాశం పెంచుకోవాలి అని యువతకూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవిందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోదూరి పండు, కాంగ్రెస్ నాయకులు శేషంక్ రెడ్డి, అచ్చన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తలు

### నూతన కమిటీఎన్నికల కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్, బానోత్ వెంకన్న

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నిక్కచ్చితమైన సమన్వయకర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లను ఉద్దేశించి తెలిపారు.కామేపల్లి మండలం రేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోతు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భూక్యా శంకర్, అధ్యక్షులుగా భూక్యాకుమార్, ప్రధాన కార్యదర్శి కిన్నెర రవి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా



ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత పది సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని,ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు నేడురేవంత్ రెడ్డి ప్రభుత్వం



మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు. ఇకపోతే రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి ఒక ఆత్మ గౌరవం లాంటిదని, దీనివలన ఆ కుటుంబానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ లాంటి బహుళ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది అజ్మీర రవీందర్ గా ఎన్నుకోబడ్డారు. తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీని సత్కరించుకున్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

### బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు సీతా గారి లక్ష్మయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు సీతా గారి లక్ష్మయ్య అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు సీతా గారి లక్ష్మయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,గత కొన్నిరోజుల నుంచి రైతులకు వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు వారి పొలాలల్లో వరినాట్లు వేయడం జరుగుతుందనీ, మార్కెట్లో డి ఎ పి బస్తాలు, యూరియా బస్తాలు రైతులకు సంబంధించిన ఫర్టిలైజర్ దుకాణాల్లో దొరకడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. అధికారులను అడిగితే ఎలాంటి కొరత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. షాపుల దగ్గరికి రైతులు వెళ్లి చూస్తే షాపుల దగ్గర నో స్టాక్ బోర్డు కనిపిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జనహిత పాదయాత్ర లో నేరుగా అక్కడ ఉన్న రైతుల వద్ద వెళ్ళి వారి పంట పొలల్లో తిరిగి వారి సమస్య అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎరువుల కొరత ఉండేది కాదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎరువులను అందించలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అవసరమైన ఎరువులను అందించాలని ఆయన అన్నారు.

# జర్నలిస్టులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి..! విలువలతో కూడిన జర్నలిజం అవసరం

### జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయడం అలవర్చుకోవాలి..

### టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** జర్నలిస్టులు నైతిక విలువలు పెంపొందించుకోవాలనివిలువలతో కూడిన జర్నలిజం అవసరం ఏర్పడిందని జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయాలని రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ అన్నారు.తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశం ను సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా టెమాజ్ అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శితో పాటు రాష్ట్ర హౌసింగ్ సొసైటీ సభ్యులు శ్రీనివాసరావు,జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి,జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు,జిల్లా కార్యదర్శి బి.రాజు, పట్టణ అధ్యక్షులు టి.అరుణ్ రాజ్ లు పాల్గొని మాట్లాడారు.సమావేశం కు ముందుగా యూనియన్ కార్యదర్శి నరసింహారాజ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయడం అలవర్చుకోవాలని అన్నారు.జర్నలిస్టుగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ అగ్రభాగాన నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే సాధించిన పలు అంశాల గురించి ఆయన వివరిస్తూ విద్య విషయంలో,ఆరోగ్యం విషయంలో యూనియన్ పరంగా సహకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.త్వరలో వనపర్తి జిల్లాలో కూడా జర్నలిస్టులకు పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులను గౌరవించడం మన యూనియన్ సాంప్రదాయమని అందరూ పాటించాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లాలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులందరికీ యూనియన్ జిల్లా శాఖ తరఫున ఘనంగా సత్కరించాలని కూడా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ముందుగా ఇటీవల మరణించిన జర్నలిస్ట్ తోకల సురేష్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ




రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీవీ బాలవర్ధన్,సాక్షి టీవీ సురేష్, ప్రైమ్ 9 న్యూస్ సంద రాములు, టీ న్యూస్ మహేష్, ఏఎన్ఎన్ టీవీ ఈశ్వర్, బిగ్ టీవీ అరుణ్ కుమార్, టీవీ6 రవి, దిశ టీవీ అలీం, జర్నలిస్టు టుడే ఫారూఖ్ పటేల్, వి6 నరేందర్, 6టీవీ ముక్తార్, 10 టీవీ మురళి, ఐ న్యూస్ మన్యం, 95 టీవీ విష్ణు, ఇండియా టీవీ మన్యం, నేటి లీడర్ ప్రకాష్, భారత్ టుడే రమేష్, డివై న్యూస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్..!





**అక్షర విజేతబీ నడికూడా/ హనుమకొండ :** సోమవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు పర్యటన చేయడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలు, అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి అని ఆయన అన్నారు. గత ఆరు నెలల నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్స్ రాక , ఏడు నెలల నుండి ఎగ్గు బిల్లు రాక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు సొంతంగా చెవుల కమ్మలు తాలిపుస్తలు కుదబెట్టి విద్యార్థుల భోజనాన్ని అందిస్తున్నారు అని వారు అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలనీ వారు అన్నారు. నడికుడ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు అన్నారు. ప్రైమరీ స్కూల్లో ఎంపీడీవో ఆఫీస్ పెట్టి విద్యార్థులను హైస్కూల్ కు గత మూడు సంవత్సరాల క్రితం పంపారు అని వారు అన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు సౌకర్యాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారుని.. ఇప్పటికైనా ఎంపీడీవో ఆఫీస్ ని అక్కడి నుండి తొలగించి విద్యార్థులకు స్కూలు ఇవ్వాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో నడి కూడా మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడ తామని వారు అన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం







### తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో మహా సంపర్క అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటుజిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి పాల్గొని కోటగుళ్లు లోని భవాని సహిత గణపేశ్వరాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిఅనంతరం కార్యక్రమం ప్రారంభించారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ వేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూఇంటింటికీ బీజేపీ ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణ. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలసమస్యలుతెలుసుకోవడం,బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది.మోడీ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారు.ఉజ్వలా యోజన గ్యాస్ కనెక్షన్ల ద్వారా లక్షలాది మహిళలు వంటగదిలో పొగలు లేకుండాజీవించగలుగుతున్నారని,ఆయుష్మాన్ భారత్ రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే జాతీయ ఆరోగ్య పథకం ద్వారా పేదలకు భారీ ప్రయోజనం కలుగుతుందని.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇచ్చారని,హర ఘర్ నలే జల్ ప్రతి ఇంటికి శుద్ధ నీటి కనెక్షన్ కల్పించే ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం. సబ్కా సాథ్, సబ్కా వికాస్ ,సబ్కా విశ్వాస్ అనే సూత్రంతో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తున్నారని, పిఎం కిసాన్ రైతులకు ప్రతి ఏడాది రూ.6,000 నేరుగా ఖాతాల్లోజమచేయబడుతుందని,ఇంటర్నెట్ కనెక్షన్,రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా వేగంగా కొనసాగుతోంది. ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో అనివార్యంగా ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ తీసుకున్నసమర్థవంతమైన నిర్ణయాలు. కాంగ్రెస్ గారంటీల పేరుతో ప్రజలను మోసంచేస్తే,మోదీగ్యారంటీతోమేలుచేశారు.కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధి లోపం, హామీల విఫలం వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.గ్రామాల్లో అమలు చేయని హామీలు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ వంటివి ఇవన్నీ తుపాకి లాంటి వాగ్దానాలు అయ్యాయి.కాంగ్రెస్ ప్రభుత్వం కుల, వర్గ రాజకీయాలు ప్రోత్సహించి, సామరస్యాన్ని దెబ్బతీశారు.కుటుంబ పాలనపై ఆధారపడి యువత, సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వలేదు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ శక్తిని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి ఇంటికి వెళ్లి నిజాలు చెప్పాలి, కాంగ్రెస్ మోసాలను బహిరంగపర్చాలి, బీజేపీ అభివృద్ధినిచూపించాలి.ఇంటింటికీ బీజేపీ అనేది కేవలం నినాదం కాదు ప్రజల నమ్మకానికి ప్రతీక. మోడీ పాలనను గుర్తించి, ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా బీజేపీని నిలబెట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే అని అన్నారు. అదేవిధంగా పి ఎం శ్రీ మోడల్ పాఠశాలలో పి ఎం శ్రీ కింద విడుదలైన నిధులను గురించి వివరిస్తూ



పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల సమయంలో వారికి అందించే పౌష్టికాహారం గురించి కేంద్రం ఆలోచించి నిధులను కేటాయించారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. అనంతరం మొక్కలను నాటి మొక్కలకు అటల్ బిహారీ వాజ్ పాయ్ పేరును నామకరణం చేసి మరొక మొక్కకు భారతీయ జనతా పార్టీ మొదటి పార్లమెంట్ సభ్యులు చందుపట్ల జగ్గారెడ్డి పేరును నామకరణం చేయడం జరిగింది. పి ఎం శ్రీ మోడల్ పాఠశాల నుండి సైకిలింగ్ లో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్, మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, పున్నమి చందర్,మల్లన్న,రాణి మేకల సమ్మయ్య,గుండా సంపత్, మండల ఉపాధ్యక్షులుమాదాసు మొగిలి, కుక్కముడి రమేష్ బూత్, అధ్యక్షులు, పెండ్యాల శ్రీకాంత్,భూక్య హరిలాల్, సైండ్ల తిరుపతి, దూడపాక సతీష్, రేపాక సంతోష్ ,దేవనూరు,భార్గవ్ పాల్గొన్నారు.

# మహా దేవుడికి మారేడు దళముల తో ప్రత్యేక పూజ

### శ్రీఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో శ్రావణమాసం శుక్ల పక్షం దశమి సోమవారం పర్వదినం సందర్భంగాశ్రీ ఉమామహేశ్వరసేవ సమితి ఆధ్వర్యంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన మారేడు దళములను సేకరించి ఆలయ పూజారులు లంక కిషన్ శర్మ చే బిల్వపూజ స్వామి వారికి జరిపించారు.శ్రావణమాస రెండవ సోమవారం లో భాగంగా భక్తులు మహా దేవుడికి చందన అభిషేకం అర్చనలు చేయడంజరిగింది. ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారాని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.పూజ కార్యక్రమంలొ మాజీ సర్పంచ్ రాచకొండ లావణ్య గోపాల్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆరెందల శంకరయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు బాపని సాంబయ్య, శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఏజన్సిస్ దూడ సతీష్ కుమార్ సేవ కమిటీ సభ్యులు దూలం శంకర్, బెనికి రాజు, సింగం రాజవిరు, గందేప్రకాష్,మాదారపు వెంకటేశ్వర్లు, ఆకుల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు ఇప్పించండి

### దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### విలేకరుల సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణయ్య




**అక్షర విజేత ఖమ్మం :** అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అలవాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుల్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 147 ఫిర్యాదులు

### ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 147 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్యలు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ,గ్రామా పంచాయతి,పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమా సంగమేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శ్రీ ఉమా సంగమేశ్వర దేవాలయంలో, గురు పద గుట్ట శివాలయాలో, పెద్దశంకరపేట మండల గొట్టిముక్కుల గ్రామంలో రాజుల గుట్టమీద స్వయంభు గా వెలసిన ఆత్మ లింగేశ్వర స్వామి ప్రాచీన శివాలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పారాయణాలు, అర్చనలు నిర్వహణతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి. ఉమా సంగమేశ్వర స్వామి దర్శనం కొరకు తెలంగాణలో హైదరాబాద్ తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి స్వామివారిని దర్శనానికి తరలి వస్తుంటారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా కొప్పల్ శివాలయం లో పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన గడ్డం సుజాత వెంకటేశం గుప్తా, గురుపది గుట్ట శివాలయం లో ఆర్ ఎస్ శివకుమార్, ఆర్ ఎస్ సంతోష్ కుమార్, గొట్టుముక్కుల ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయాలలో బొంండ్ల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ కమిటీ బృందం ఏర్పాట్లను చేశారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదం చేసేంత వరకు ఈ ఉద్యమం ఆగదు

### వికారాబాద్ నియోజకవర్గ బీసీ నాయకులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** టిపిసిసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో 5, 6, 7 తేదీలలో జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వికారాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలు ద్వారా ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ యాదవ్, మందుల శ్రీనివాస్, కన్నె గోవర్ధన్,బోయిని శివయ్య,ఎండీ అజీమ్, వెంకటయ్య గౌడ్ తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడల్ వంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు.

# హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు స్థలం పరిశీలన



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీ 12 వ వార్డు రాజనగరం లో రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని రాజనగరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోచమ్మ గుడి దగ్గర లైట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ని కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో హైమాస్ట్ లైటును సాంక్షన్ చేయడం జరిగింది. పోచమ్మ బోనాల పండుగ రోజు వరకు లైట్ ఏర్పాటు త్వరగా చేపట్టాలని వారు ఆదేశించారు. హైమాస్ట్ లైటు వెలుతురు పోచమ్మ గుడి వైపు, పెద్దమ్మ గుడి వైపు, చెరువుకు వెళ్లే దారి వైపు లైట్ వెలుతురు పడే విధంగా స్థలం పరిశీలన చేశారు హైమాస్ట్ లైటుకు సహకరించిన ఎమ్మెల్యే మేఘరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాజనగరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గొడుగు రామకృష్ణ,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త గొల్ల శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, దేశెట్టి ఉప్పరి రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సారగండ్ల మన్యం, రాజనగరం మాలల సంఘం అధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేష్,చంద్రయ్య, బొయ్య మున్నయ్య, కృష్ణయ్య, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారులి

# 150 డివిజన్ అభివృద్ధికి చొరవతో కార్పొరేటర్ కొంటాం దీపిక అధికారులతో సమస్యలపై సమీక్ష




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలోని పశ్చిమ మర్రెడ్‌పల్లి జిహెచ్ఎంసి నార్త్ జోన్ కార్యాలయాన్ని సోమవారం 150 డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక సందర్శించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జోన్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ డాకూ నాయక్, యుబిడి డిప్యూటీ డైరెక్టర్ అనిల్, ఎలక్ట్రికల్ వింగ్ డిఈ ప్రసన్న లతో ప్రత్యేకంగా సమావేశమై, శానిటేషన్ సమస్యలు, రోడ్లపై గుంతలు, వీధి దీపాల సమస్యలు, వృక్షాల కొరతా వంటి అంశాలపై చర్చించారు. అలాగే, డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పార్కుల అభివృద్ధి, నిర్వహణపై కూడా పలు సూచనలు చేశారు. పార్కుల పునరుద్ధరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల అభ్యర్థనలపై నేరుగా స్పందిస్తూ, అభివృద్ధికి అంకితమైన ప్రజాప్రతినిధిగా కొంటాం దీపిక చర్యలు ప్రశంసనీయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# వర్షాకాల సమస్యలపై వెంటనే స్పందన అంబేద్కర్ నగర్‌లో డ్రైయిన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొంటాం దీపిక



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 150 డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక సోమవారం అంబేద్కర్ నగర్ ప్రాంతంలో వర్షాకాల సమయంలో ఎదురయ్యే నీటి సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించారు. స్థానికుల వినతుల మేరకు, బస్తీ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు వర్షపు నీటి డ్రెయిన్ పైపులు మరియు జెసిబి సహాయంతో తవ్వక పనులను ప్రారంభించారు. కార్పొరేటర్ కొంటాం దీపిక జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పనుల నాణ్యత, పైప్ లైన్ లెవెల్, శాశ్వత పరిష్కారం కోసం సమీక్ష నిర్వహించారు. కాంట్రాక్టర్‌కు సక్రమ సూచనలు ఇస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పక్కా ప్రణాళికతో పనులు జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ బస్తీ పెద్దలు వీరయ్య, శ్రీనివాస్ ముదిరాజ్, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ అధ్యక్షులు జిత్తుగుప్త ప్రశాంత్, రాహుల్ తదితరులు కూడా హాజరయ్యారు. ప్రజలు కార్పొరేటర్ దీపిక గారికి ధన్యవాదాలు తెలుపుతూ, తమ సమస్యలను తీర్చడంలో చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ జోక్యంతో అర్హులకు అన్యాయం

### ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న ఇందిరమ్మ కమిటీలు

### అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి..సిపిఎం పార్టీ డిమాండ్






**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలు ఫలించటం లేదని రాజకీయ నాయకుల జోక్యంతో అర్హులకు అవకాశం లేకుండా పోయిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందని అర్హుల జాబితాను సిద్ధపరిచి స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్కు అదేవిధంగా ప్రజావాణిలో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ తాసిల్దార్ మన్నే ఉషా శారద కు సోమవారం కార్యాలయంలోవినతి పత్రాన్ని అందజేశారు. తొలుత జమలాపురం గ్రామపంచాయతీ వద్ద అర్హత కలిగిన లబ్ధిదారులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన అనుయాయులకు వారికి మెచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని నిజమైన అర్హత కలిగిన పేదలకు అన్యాయం జరిగిందని దీనివల్ల ప్రభుత్వంపై వ్యతిరేత వస్తుందన్నారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు,ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్ దారులు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకొనగా వాటి పరిష్కారం కొరకు ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేశామన్నారు. వీటి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అలసత్వంతో తమ ఇష్టానుసారంగా వ్యవహరించి లబ్ధిదారులను ఎంపిక చేశారని మండిపడ్డారు. కమిటీల తీరు తెన్నులు అన్నీ తెలిసి ఏమీ తెలియనట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దీని మూలాన ప్రభుత్వానికి మచ్చ ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామాలలో రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలల్లో అన్యాయం జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, పెసరమల్లి ఇమెలమ్మ, నాగులవంచ వెంకట్రామయ్య, కూడెల్లినాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటనారాయణ, స్థానిక గ్రామ శాఖ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పాలస్తీనా ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని ఖండిద్దాం

### పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఆగస్టు 7న ఖమ్మంలో నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి.

### పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్.






**అక్షర విజేత ఖమ్మం :** గాజాలో ఇజ్రాయిల్ దాడులకు పునుకోవడం ప్రపంచం శాంతి కి భంగం కలిగించడమే అని ఆగస్టు నెలలో పాలస్తిన కు మద్దత్తు గా ప్రత్యామ్నాయ పౌర సమాజం (సీసీఏ )ఆధ్వర్యంలో ఆగస్టు 7న ఖమ్మం నగరంలో జరిగే నిరసన ర్యాలీ ను జయప్రదం చేయాలని ముద్రించిన బ్యానర్ లను స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు - పి వై ఎల్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పి డి ఎస్ యు జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిప్పారపు లక్ష్మణ్, వంగూరి వెంకటేష్ లు మాట్లాడుతూ గాజాలో చిన్నారులు, ముసలీ ముతకాభేద భావన లేకుండా రక్తమంతా పీల్చేస్తున్నా ఇజ్రాయిల్ సామ్రాజ్య కాంక్షా దాహం తీరట్లేదని లు వారు విమర్శించారు. గాజాలో మానవతా సేవలు కూడా కల్పించకుండా యుద్ధం చేస్తూ ఇజ్రాయిల్ దాడులకు పూలుకోవడం ప్రపంచ శాంతికి భంగం కలిగించడమేనన్నారు. గాజా ప్రజలు తీవ్ర ఆకలితో అలమటిస్తున్నా ఆహారం, వైద్య సరఫరాలు కూడా నిలిపివేయడం దుర్మార్గం అన్నారు. గత కొన్ని వారాలుగా అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితో తాత్కాలికంగా యుదవిరమణ ప్రకటించిన ఇజ్రాయిల్ పూర్తిగా యుద్ధాన్ని నిలిపివేసేందుకు సిద్ధపడి ప్రపంచ శాంతికి భంగం వాటిని లేకుండా ఉండాలన్నారు. భారత ప్రభుత్వం అలినా విధానాన్ని అనుగుణంగా ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం చర్చలు జరపాలన్నారు. బాంబు దాడులు, సరిహద్దులు మూసివేయడంతో గాజా ప్రజల రోజువారీ జీవనం స్తంభించిపోయింది. దీంతో, 20 లక్షలకు పైగా జనాభా ఉన్న గాజా కొన్ని నెలలుగా తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటోంది. శుభ్రమైన నీరు దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు శ్రీను సందీప్ నసేర్ స్టాలిన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని

# మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు- నాయకులు




**అక్షరవిజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యునిగా ఒక సంవత్సరం పదవీకాలం పూర్తి చేసినందున మెదక్ మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డిని సోమవారం నాయకులు, అభిమానులు శాలువాలు కప్పి పూలమాలు వేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు- అభినందనలు తెలిపారు. మూడు సంవత్సరాల పదవీకాలంలో ఒక సంవత్సరం పదవీకాలం విజయవంతంగా పూర్తి చేశారని రాష్ట్రంలో, మెదక్ నియోజకవర్గంలో విద్యుత్ కు సంబంధించి ప్రత్యేక పనులను మంజూరు చేయించారని వారు ప్రశంసించారు. మరో రెండు సంవత్సరాలు విద్యుత్ నియంత్రణ సలహా సభ్యునిగా ప్రజలకు శశిధర్ రెడ్డి నిరంతరం సేవలందించాలని ఆకాంక్షించారు.

# భక్తి ప్రభక్తులతో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు





**అక్షర విజేత ఎర్రుపాలెం :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో పవిత్రోత్సవములు రెండవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వారి ఆలయంలో సోమవారం ప్రాతఃకాల అర్చనలు, మండపారాధనలు,అనంతరం అవాహిత దేవత హెూమములు, బలిహరణ శ్రీవారి ఆలయంతో పాటు అన్ని ఉపాలయముల దేవతామూర్తులకు పవిత్రముల దారుణ మరియు ప్రత్యేక పూజలు అనంతరం అధిక భోగం,నివేదనలు జరిపించారు. స్వామివారి ఆలయంలోని నవగ్రహాలను ఆంధ్ర ప్రాంతమైన మొరుసు మెల్లి గ్రామానికి చెందిన కళ్యాణం వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి ఇరువురు కుమారులు కళ్యాణ్ విష్ణువర్ధన్ ,శ్రీధర్ తమ సొంత ఖర్చులతో ఆలయంలో పునః ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి, మురళీమోహన్ శర్మ, వేద పారాయణ దారుల తో పాటు వార్షిక పవిత్రోత్సవములకు సహకరించిన హైదరాబాద్ వాస్తవ్యులు బృందావనం వెంకట సుబ్బారావు తోట చూడవత్తులో పాండురంగారావు,నండూరి శివాజీ గుంటుపల్లి, అర్చకులు, సిబ్బంది ,భక్తులు తదితరులు విరివిగా పాల్గొన్నారు

# నూతన ఏపియంగా బాధ్యతలు స్వీకరించిన సాంబశివుడుకి ఘన సన్మానం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నుండి ఇబ్రహీంపట్నం మండలం నూతన ఏ పి యం గా బాధ్యతలు స్వీకరించిన సాంబశివుడుని మహిళా సంఘాలు, సిసిలు విఓఏలు సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఎం సాంబశివుడు మాట్లాడుతూ మీరు, మేము కలిసి కొత్త మహిళా సంఘాలు, దివ్యంగుల సంఘాలు, వృద్ధాప్య సంఘాలు ప్రభుత్వం సెర్ప్ ఆధీనంలో మహిళల అభివృద్ధికి పనిని చేద్దామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, బాలమణి, లత, శ్రీనివాస్, పర్విన్, లలిత, అనురాధ, సునిత, మమత, జయలక్ష్మి పాల్గొన్నారు.

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, పాండు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.ం

# రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ ఐపీస్

పోలీస్ పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలి.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి.

పాత నేరస్తులు, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి.

సామాజిక అంశాల పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పి నరసింహ ఐపీస్ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు. ఎస్పి డీస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, సూరల్ స్టేషన్ ఎస్సై బాలు నాయక్, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపినారు. సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలి అన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.ఎస్పి వెంట డీస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, డీసీర్బ్ ఎస్సై యాకూబ్, డీసీర్బ్ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పి సీసీ సందీప్ ఉన్నారు.౦

# 101 ఫోన్స్ ను బాధితులకు అందించిన ఎస్పీ



ఫోన్ రికవరీ చేయడం కోసం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు.

మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా %ఋఋ%.సెయిర్.గవర్నమెంట్.ఇన్ (సెయిర్ ) అప్లికేషన్ నంధు నమోదు చేసుకోవాలి.

పోలీసు శాఖ మీకోసం ఉన్నది, సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

సామాన్యులకు పోలీసులు ఎప్పుడు మిత్రులే అని గుర్తించాలి., మోసాలు, నేరాలు చేసే వారిపట్ల మాత్రమే కఠినంగా ఉంటాం.

నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న ఫోన్స్ ను జిల్లా పోలీసులు పటిష్టంగా పని చేసి 101 ఫోన్స్ ను స్వాధీనం చేసుకున్నారు, దీనిలో భాగంగా సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 101 ఫోన్ల ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ శరీరంలో బాగమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, జ్ఞాపకాలు పదిలం చేసుకోవడం కోసం, బ్యాంక్ అకౌంట్ నిర్వహణకోసం, సోషల్ మీడియా కోసం వినియోగిస్తున్నాం అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది కావున మొబైల్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పీ సూచించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సెయిర్ పోర్టల్ ( %ట్రిజూం://ఋఋ%.సెయిర్.గవర్నమెంట్.ఇన్ ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ మోసాలు, గంజాయి వల్ల జరిగే అనర్థాలు, అసంఘిక కార్యకలాపాల గురించి వివరించి ఇక్కడ ఉన్నవారు మీ చుట్టూ ఉన్న వ్యక్తులకు అవగాహన కల్పించాలి అని కోరారు. పోలీసులు ప్రజల రక్షణకోసం ఉన్నార్, పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి, సమస్యలపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల రక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు, సామాన్యులకు పోలీసులు మిత్రులు, నేరాలకు పాల్పడేవారు పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సెయిర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇతర రాష్ట్రాల నుండి ఫోన్స్ రికవరీ చేయడం జరిగినది అన్నారు. అభినందనలు తెలిపిన బాధితులు.. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరికినందుకు, ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. బాగా పని చేస్తున్నారు అని అభినందించారు. సైబర్ మోసగాళ్ల నుండి జాగ్రత్తలు పాటించాలి ప్రస్తుతం మొబైల్ ద్వారా అన్ని బ్యాంక్ లావాదేవీలు జరుగుతున్నాయని, సోషల్ మీడియా అకౌంట్స్ నిర్వహిస్తున్నము, వ్యక్తిగత ఫోటోలు ఉంటున్నాయి ఫోన్ ను ఎవరైనా దొంగలించి మన సమాచారం తస్కరించి నష్టం చేసే అవకాశం ఉన్నది అని ఎస్పీ అన్నారు. మొబైల్ ఫోన్కు పంపించే బ్లూ లింకులను అనుసరించవద్దు, వ్యక్తిగత వివరాలు ఎవరైనా అడిగితే వారికి బ్యాంక్ ఖాతాకు సంబంధించిన వివరాలు తెలపవద్దు అని తెలిపినారు. బహుమతులు వచ్చాయి ప్రాసెస్ ఫీజు చెల్లించండి, తక్కువ ఇంట్రెస్ట్ కు లోన్ ఉన్నది ప్రాసెస్ ఫీజు చెల్లించండి అంటే ఇలాంటి మాయమాటలు ఎవరు నమ్మవద్దు ఇలాంటి వాటి వెనుక సైబర్ మోసగాళ్లు ఉంటారనేది గుర్తించండి అని తెలిపినారు. గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు పై సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# గానుగుపహాడ్ చీటకోడూర్ వంతెనలను త్వరితగతిన నిర్మించాలి

టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్





**జనగామ ప్రతినిధి అక్షర విజేత :** జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు గానుపహాడ్ చిటకోడూర్ వంతెన సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎనిమిదవ రోజు సాధన సమితి అధ్యక్షులు యాసారపు కర్ణాకర్ ప్రధాన కార్యదర్శి ఏనుగు సిద్ధులు ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు రిలే నిరాహార దీక్షలు, కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ మద్దతు తెలుపుతూ, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుందని ప్రజలు ప్రతి అవసరానికి జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్తూ ఉంటారని కరీంనగర్ వెళ్లే ప్రజలు కూడా ఉప్పల్,ఘట్కేసర్ వాసులు దాదాపు ఈ మార్గం నుండే ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు నిత్యం సరుకు రవాణా కూడా ఎక్కువ జరుగుతూ ఉంటుంది ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి వంతెన నిర్మాణం శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు స్పందించడం లేదు దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని చిటకోడూరు వంతెన కూడా వెంటనే నిర్మాణం చేపట్టాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టి జే యు) డిమాండ్ చేస్తూ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ చైర్మన్, డాక్టర్ డి నవ్య, శ్రీ లలిత జనగామ హ్యూమన్ రైట్స్ చైర్మన్,బానోత్ అరుణ్ కుమార్ వైస్ చైర్మన్ రమావత్ తిరుపతి, ఆర్టిఐ చైర్మన్ బాల్ దే ఉమాపతి, కన్స్యూమర్ చైర్మన్ బి రాజు, ఏ సతీష్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శి అబ్రోజు, మరియు తదితరులు సంఘీభావం తెలిపారు.

## అదనపు గది నిర్మాణానికి భూమి పూజ



**అక్షర విజేత, టేక్మాల్ :** టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గది నిర్మాణానికి అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ కుమ్మరి బాలమణి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ టేక్మాల్ హైస్కూల్ అదనపు గది నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు 13 లక్షలు మంజూరు కావడంతో పనులు ప్రారంభించడం జరిగింది. స్పెషల్ కోటాలో నిధులు మంజూరు చేసినందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ సుజాత,పంచాయతీ రాజ్ డిఇ ప్రభాకర్ ,ఎఇ గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ కో ఆప్షన్ సభ్యులు మజహర్ నాయకులు సాగర్, కిషోర్, అశోక్ రెడ్డి,ఇంచార్జి హెడమాస్టర్ అజీజ్, ఉపాధ్యాయులు అమిరోద్దీన్, రమేష్,వినోద్ లు పాల్గొన్నారు.

## ఇంటికి బిజెపి పథకాలు తెలియపరచాలి



**జనగామ ప్రతినిధి అక్షర విజేత :** ప్రతి ఇంటికి భారతీయ జనతా పార్టీ పథకాలు తెలియపరచాలని ఉద్దేశంతో గడప గడప బిజెపి కార్యక్రమాన్ని సోమవారం రోజున నెల్లుట్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనడం జరిగింది అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరే విధంగా గడపగడప ప్రోగ్రాం నిర్వహించి ప్రతి ఒక్క గృహంలో బిజెపి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగరాంమోహన్ రెడ్డి కేవీలన్ రెడ్డి శివరాజు యాదవ్. బొమ్మ కంటి అనిల్. జంగానరసింహారెడ్డి .పెద్దోజు జగదీష్. కేశపురం రవిరాజ్. గొరిగి సంపత.తోకల హరీష్.దూసరరి శివకృష్ణ. మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జీతాల కోసం ఆందోళనకు దిగిన కార్మికులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పురపాలక సంఘంలో పని చేస్తున్న నీటి సరఫరా, ఎలెక్ట్రికల్ విభాగాల 32 మంది కార్మికులు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పురపాలక కార్యాలయం ఎదుట సోమవారం భైఠాయించి ఆందోళన చేశారు. పెండింగ్ జీతాలు అందేవరకు విధులు బహిష్కరించనున్నట్లు ప్రకటించారు. కమిషనర్ ఏలుపుల రాజేందర్ స్పందించి, ఒక నెల జీతం వెంటనే చెల్లించి, మిగతావి త్వరలో ఇస్తామని హామీ ఇచ్చారు.

## బతికుండగానే చనిపోయినట్టు చిత్రీకరణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో 80 ఏళ్ల వృద్ధురాలికి చెందిన భూమిని ఇతరులు అక్రమంగా తమ పేరుపై రిజిస్టర్ చేసుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాధిత వృద్ధురాలు సోము బాయి సోమవారం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టింది. ఆమెకు మద్దతుగా సీపీఎం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల ఘటనపై స్పందించి విచారణ హామీ ఇవ్వడంతో వృద్ధురాలు ధర్నాను విరమించింది.

## మహిళల భద్రతపై అవగాహన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం డాడానగర్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సోమవారం షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్ చార్జ్ ఏఎస్ఐ సునీత విద్యార్థినులకు భద్రతా చట్టాలు, డయల్ 100, సోషల్ మీడియా జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్లపై వివరించారు. వేధింపులకు గురైన విద్యార్థినులు వెంటనే 8712670565 నెంబర్కు సమాచారం అందించాలని సూచించారు.

## కమలాపూర్ తెలంగాణ వాణి రిపోర్టర్ రమాకాంత్ కూతురుకి అంగన్వాడి సెంటర్ లో అన్నప్రాసన





**అక్షర విజేత,కమలాపూర్ :** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయు ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ కూతురు అన్నప్రాసన కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లు పబ్బు కవిత, బొంకూరి రజిత ఆధ్వర్యంలో అన్నప్రాసన చెయ్యడం జరిగిందని అంగన్వాడి టీచర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ అంగన్వాడి సెంటర్ లో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పిల్లలకు విటమిన్స్, ప్రోటీన్స్, అధికంగా ఉండే ఆహారం అందిస్తున్నామని వారు తెలిపారు. చిన్నపిల్లల ఆరోగ్యమే ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లు పనిచేస్తున్నాయని , ప్రతీ గ్రామంలో తల్లిదండ్రులు తప్పకుండా అంగన్వాడి సెంటర్ లో తమ పిల్లలను చేర్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా కనకం రాధమ్మ, పెర్క ధరణి, పెర్క చొక్కయ్య , మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ భవనం పురోగతిని పరిశీలన...



**అక్షరవిజేత, దేవరకొండ :** స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ. భవనము మొదటి అంతస్తు జరుగుచున్న పనులను నేడు సంఘం బాద్యులు పరిశీలన చేసి ముందు చేపట్టవలసిన పనుల గురించి, ఆర్థిక వసతుల గురించి బాద్యులు చర్చించి గతంలో విరాళాలు ప్రకటించి అందజేయనివారిని గుర్తించి వారిని అందజేయగలరని కోరాలని అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య నిర్ణయం చేసినారు. కార్యవర్గం, కార్యవర్గం సభ్యులు బాధ్యత తీసుకొని చందాలు వసూలు అయేటట్లు చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, మునిని వీరయ్య, అప్పం వీరయ్య, మౌలానా, అలంపల్లి శ్రీనివాసులు తదితరులు పాలుగోన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**అక్షర విజేత:స్టేషన్ ఘనపూర్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటిని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. నమూనా ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, బిల్లుల చెల్లింపులు జరిగే విధంగా చూసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పిడి మాతృ నాయక్, డిఈ చంద్రశేఖర్, ఏఈ అఖిల స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడివో జయశ్రీ, హౌసింగ్ డిఈ, ఏఈలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి సహకారం,అడ్జస్ట్ మెంట్స్ జరిగిన ఇళ్లకు డబ్బులు వచ్చేలా చర్యలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని లెనిన్ నగర్ వాసులు, మహిళలు తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లు, గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తప్పకుండా స్థానికులకే కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత హౌసింగ్ అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని... కాంట్రాక్టర్ల బిల్లులను సైతం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు కిచ్చెన్న. మరోపక్క గతంలో ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వచ్చి మధ్యలో ఆగిపోయిన నిర్మాణాలు, కూల్చివేసిన ఇళ్లకు సైతం కొత్త జాబితాలో అవకాశం కల్పించి పేదలకు డబ్బులు వచ్చేలా చేయాలని తుమ్మలూర్ కాంగ్రెస్ నేతలు లక్ష్మారెడ్డిని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాగా సరిపోకా... చిన్న చిన్న అడ్జస్ట్ మెంట్స్ చేసుకున్న వారికి సైతం రూ. 5లక్షలు వచ్చేలా చూడాలని మెహబత్ నగర్ ఇళ్ల లబ్ధిదారులు కేఎల్ఆర్ ను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వకపోగా... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కు నామిని కి అందజేత

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2087 మల్టీ పర్పస్ వర్కర్లకు పోస్టల్ గ్రూపు ప్రమాద బీమా కల్పన.



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రమాదవశాత్తు మరణించిన మల్టీ పర్పస్ వర్కర్ కు సంబంధించిన భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కును నామినికి అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పది లక్షల రూపాయల భీమా చెక్కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న 2087 మంది కార్మికులకు పోస్టల్ శాఖ ద్వారా ప్రమాద భీమా చేయించడం జరిగిందని, ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మరణించిన మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినీ జి. జమలమ్మకు నేడు ప్రమాద భీమా సొమ్ము 10 లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రమాద భీమా రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్ష రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ భూపతిరెడ్డి ని ఇందల వాయి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసారు.అనంతరం గ్రామ సమస్యలపై గ్రామ అభివృద్ధి వారిని తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామస్తులు వివిధ కులాల పెద్దమనుషులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకోసం ప్రత్యేక రైలులో ఢిల్లీకి

## జెండా ఊపి రైలును ప్రారంభించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు..





**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి కాంగ్రెస్ నాయకులు జండా ఊపి బయలుదేరారు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఈనెల 7న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును సోమవారం ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి బొంతు రామ్మోహన్ ,మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జెండా ఊపి రైలును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడ,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

## సన్నబియ్యం - సహపంక్తి భోజనం చేయనున్న మంత్రి శ్రీధర్ బాబు, కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను అందిస్తామని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేతుల మీదుగా మహేశ్వరం నియోజకవర్గం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు. మల్లాపూర్ - ఆర్సీఐ రోడ్డులో ఉన్న యేల్మేటి అమరేందర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ ను బాలాపూర్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ శ్రేణులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కేఎల్ఆర్... తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. భోజన వ్యవస్థలో సైతం లోటుపాట్లు లేకుండా కమిటీలు సమన్వయం చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు, ఇచ్చిన తర్వాత మిగిలిన కార్డులను ఇంటి వద్దకే ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెచ్చి ఇస్తారని.రాని అర్హులైన లబ్ధిదారులు సైతం ఆందోళన చెందవద్దన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చి సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటుందని కేఎల్ఆర్,భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, శివగంగా ఆలయ చైర్మన్ అల్లే కుమార్, అందుగుల సత్యనారాయణ, కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయండి

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 18 నెలలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కల ఇందిరమ్మ ఇల్లు ను, ఉచిత రేషన్ కార్డులు, నిరుపేదలకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆకుల శ్రీనివాస్, సంజయ్ గౌడ్, గురిజాల అక్షయ్ ,డాక్టర్ సురేష్,ఎండీ రఫిక్ ,లక్ష్మణ్, సంతోష్, పి.రవి ,ఆకుల రవి, ఆకుల ప్రవీణ్, మిద్దెల నరేష్, శ్రీకాంత్, మల్లేష్ ముమ్మిడి సతీష్, కలిగొట్ట లక్ష్మణ్, జీవరత్నం,సోలమన్, శ్రీకాంత్,రమేష్, ముక్కిర సాయిలు, సంపంగి రమేష్, మొగలి లక్ష్మణ్,బండ ప్రభాకర్, ఆకుల సుధాకర్,మెదేలా మహేందర్, బట్టుమహిపాల్, మోహన్ నాయక్, కాశీరాం, నిమాల సతీష్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్, కిషోర్ గౌడ్, గౌసుద్దీన్, ఎల్లయ్య, ఆకుల జగన్, ఇషాక్, కేతావత్ రామ్ సింగ్, సీతారాం సిరికొండ యువజన ఉపాధ్యక్షులు జీవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుంద ఆది రెడ్డి (59) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మంగళవారం రాత్రి సమయంలో అందరూ పడుకున్నాక గదిలోని సీలింగ్ ఫ్యాన్ కి లుంగీ తో ఉరివేసుకున్నాడు.వేకువ జామున మృతుని భార్య కాలకృత్యాల కోసం లేచిసరికి ఉరి వేసుకున్నట్టు కనిపించేసరికి వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు. లారీ బిజినెస్ లో నష్టాలు రావడంతో గత కొన్ని రోజుల నుండి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని పెద్ద కుమారుడు విక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

# ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తల సిద్ధంగా ఉండాలి..

## హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేయాలి

## బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్..





**అక్షర విజేత :చిగురుమామిడి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి గ్రామ గ్రామాన బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని,హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి ఎస్.ఎస్ ప్రభాకర్ అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ లో హుస్నాబాద్ నియోజకవర్గం స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో నే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,గ్రామాలలో జరిగే అభివృద్ధికి నిధులు కేంద్రం నుండే వస్తున్నాయన్నారు.ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మోడీ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పేదలకు ఉపాధి కల్పిస్తున్నారని,పేదలు ఆకలితో అలమటించకుండా కరోనా సమయం నుండి ఉచితంగా బియ్యం ఇవ్వడంతో పేదరికం తగ్గుముఖం పట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు 42 శాతం బీసీ రిజర్వేషన్ లో ముస్లిం లను కలిపి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలు కాంగ్రెస్ ను నమ్మవద్దని అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని 10వ తరగతి పిల్లలకు ఉచిత సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని,రోడ్లు,మంచి నీటి బోర్లు,జిమ్ములు,వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చుతున్నారని అన్నారు.కమ్యూనిటీ హాల్ లు,దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు.నరేంద్ర మోదీ,బండి సంజయ్ చేస్తున్న కృషి బిజెపి పార్టీ విధానాలను ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యువ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, ఓ.బి.సి మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, హన్మకొండ బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్,ఖమ్మం వేంకటేశం,వెల్దండి రాజేంద్రప్రసాద్,కుడుతడి చిరంజీవి,ఎర్రగొల్ల శ్రీనివాస్,వీరాచారి,పోలోజు సంతోష్,భూక్యా సంపత్ నాయక్,రామంచ మహేందర్ డ్డి,జాలిగాం రమేష్,దెంచనాల శ్రీనివాస్,శ్రీరామోజు శ్రీనివాస్,మంతుర్తి శ్రీకాంత్, చెప్యాల మురళి మనోహర్ నియోజకవర్గం లోని ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ఏఎస్ఐ సురేందర్ బాబు





## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీస్ ఆదేశాల మేరకు

**అక్షర విజేత, కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో కృష్ణ రైల్వే స్టేషన్ సమీపంలో ఏఎస్ ఐ సురేందర్ బాబు ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలా పలు సామాజిక అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంది సాధారణంగా జరిగే సైబర్ నేరాలు ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంక్ ఓటీపీ పాస్వర్డ్ అడిగి డబ్బు మోసాలు.ఫేక్ లింక్స్ క్లిక్ చేయించి పర్సనల్ డేటా దొంగతనం,సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు ద్వారా మోసం,లావాదేవీలకు సంబంధించి ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ మోసాలు అపరిచిత యాప్‌లు ద్వారా మొబైల్ హ్యాకింగ్ అవుతున్నాయని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.సైబర్ నేరాలపై కృష్ణ పోలీసుల సూచనబ్యాంక్ డీటైల్స్, ఓటీపీ లు ఎవరితోనూ పంచుకోకండి.అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు. ఫోన్‌కు వచ్చిన అపరిచిత లింకులు, మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయండి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకండి. ఫేక్ కాల్స్, మోసపూరిత లింకులపై తక్షణమే 1930 లేదా www.cybercrime.gov in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. డౌన్‌లోడ్ చేసే యాప్‌లు ప్లే స్టోర్ లేదా అపిల్ స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేయండి. పబ్లిక్ wifi నెట్‌వర్క్‌లలో లావాదేవీలు చేయకండి. ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య, సురేష్, శ్రీను పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ

## జీజీహెచ్, వైద్య కళాశాలల సందర్శన

## వైద్యాధికారులతో సమీక్ష





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను సందర్శించారు. ముందుగా జీజీహెచ్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అందిస్తున్న వైద్య సేవల గురించి. చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని హితవు పలికారు. మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని, తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని వైద్యులకు హితవు పలికారు. ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వారి మనోభావాలు గౌరవిస్తూ సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. చికిత్స వివరాలను రోగి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని, తద్వారా వారిలో నమ్మకం పెంపొందించాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు. వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్ కు మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు,. వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్, మెడికల్ కాలేజీల పనితీరు, నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు. కాగా, ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్, కళాశాల సూపరింటెండెంట్ నాగరాజులు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డాక్టర్లు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎడవల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక





**అక్షర విజేత ముదిగొండ:-** మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం మొదటి జోన్ పరిధిలోని ఎడవల్లి గ్రామం సిపిఎం పార్టీ నుండి 25 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మదిర నియోజక శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆర్థిక,విద్యుత్,వనరుల శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం,భట్టి ద్వారానే న్యాయం జరుగుతుందని, నియోజక వర్గంలో వారు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో పార్టీ లో చేరినారు,వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముదిగొండ మండలం మొదటి జోన్ ఇంచార్జ్ భూక్య ధర్మానాయక్ మరియు బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు ,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొంతగాని నాగరాజు ఆధ్వర్యంలో ఈరోజు 04/08/2025 ఎడవల్లి గ్రామం సిపిఎం పార్టీ నుండి 25 కుటుంబాలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరినారు, ఈ సందర్భంగా జ ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి , ముదిగొండ మండల ప్రధాన కార్యదర్శి చిమ్మసత్తి ఎల్లయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాలా నరసింహారావు ,జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## హాకీ టోర్నమెంట్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. సోమవారంపోలీస్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ట్రాన్స్ కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ బ్రిడ్జ్ ఛాంపియన్ షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, హాజరై క్రీడాలను ప్రారంభించారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం. వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన మీకు ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు.. ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న ట్రాన్స్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఇలాంటి క్రీడల వల్ల ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, దీంతో సౌభ్రతత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా విద్యుత్ ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ వహించారు, ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మన ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు.ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ ల పర్యవేక్షణ లో జరుగుతయాన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు






# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఆగస్టు 11న జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలి**

**ఆగస్టు 11న మిస్ అయ్యే పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు వేయాలి.**

**నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై జిల్లా కలెక్టర్ సమీక్ష.**





**అక్షర విజేత ఖమ్మం:**–నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు.విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు.!

**మండల బిజెపి సీనియర్ నాయకులు అశోక్ సాదుల!!**





**అక్షర విజేత శివంపేట :** శివ్వంపేట మండలంలోని చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం (సి ఆర్ ఎఫ్ )సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. అని శివంపేట్ మండల బిజెపి సీనియర్ నాయకులు అశోక్ సదుల్లా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది అని ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది అనిరెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది అని అన్నారు.ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది అని గుర్తు చేశారు. దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు అని అన్నారు. కాబట్టి ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి. గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించిన సునితా లక్ష్మారెడ్డి తన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని అన్నారు.రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివ్వంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బోనాల మహోత్సవాన్ని జరుపుకోవాలి

**ఈ నెల 10న బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్రిష్ణా టాకీస్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంతరెడ్డిలు అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న బోనాల పండుగ జరగనున్న ఊర ముత్యాలమ్మ ఆలయం, 17న బోనాలు జరగనున్న ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయాలను ఆయన సందర్శించి మున్సిపల్, పోలీసు అధికారులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని నలు మూలల నుంచి 50వేల మంది వరకు భక్తులు బోనాలు సమర్పించేందుకు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని నివారించేందుకు ఆలయం వెలుపల, బయట బారీ కేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేందుకు ఆలయ కమిటీలు, అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిన ఆయా శాఖల అధికారులు పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారికి ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు 12గంటల వరకే బోనాలు సమర్పించాల్సిందిగా ఆలయ కమిటీ అధ్యక్షులు వల్దాస్ శ్రీను తెలిపారు. అనంతరం తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో రూ12 లక్షల వ్యయంతో ఆలయ ఆవరణ సీసీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సారగండ్ల రాములు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ డిఇ సత్యారావు, పట్టణ ఎస్ఐ ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, గుంటి సైదులు, కోల నాగరాజు, యాట వెంకన్న, లక్ష్మణ్, ఇండ్ల వెంకటలక్ష్మమ్మ, ఆకుల లవకుశ, వల్దాస్ ఈదయ్య, పరుశరాములు, పిడమర్తి శంకర్, జానపాటి నాగయ్య, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి నర్సింంగరావు, గ్యార, విజయ్, పాలడుగు రవి, పిడమర్తి మహేందర్, దైద ఈశ్వర్, మేడి గోపిక్రిష్ణ, వల్లాస్ సుధీర్, పిడమర్తి ఉపేందర్, దర్శిన శివ, చిట్టిపాక ప్రసాద్, పిడమర్తి మధు, సిరివెళ్ల శబరి, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, బొడ్డు సాయి, కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ మార్పు కు పునాది ఖమ్మం

**కాంగ్రెస్-బీఆర్ఎస్ పాలనలపై ప్రజల విరక్తి**

**స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టనున్న ఖమ్మం.**

**బూత్ స్థాయిలో ప్రచారమే విజయ రహస్యం.**

**మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి.**





**అక్షర విజేత ఖమ్మం:**–తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్‌కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం" అన్నారు. అదెలా ఉండగా "బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారు" అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. "ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్‌లో 'మహా సంపర్క్అభియాన్' సమావేశాలు నిర్వహించనున్నాం. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి," అన్నారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం. గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు. హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం" అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకీ వాసుదేవరావు, ఇవి రమేష్, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహారావు, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 14 ఫిర్యాదులను

# స్వీకరించిన సీపీ సాయిచైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కొండ బాల



**అక్షర విజేత ఖమ్మం:**– జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు మరియు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మరియు ఇతర నాయకులు భారీ సంఖ్యలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ లో చేరిక, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నేతలు.. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ కొండబాల కి దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు సేవలందించిన నేత. స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్ ఛైర్మన్ వరకు పనిచేసిన ఆయన ప్రజా అవసరాలు, చట్టసభలపై విశేష అవగాహన కలిగి ఉన్నారు. ఇప్పటినుంచి మనమందరం కలిసి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దాకా చేర్చడంలో కీలక పాత్ర వహిద్దాం. ప్రజల అవసరాలు తీర్చడమే మన లక్ష్యం అని అన్నారు.

# అభయ అంజనేయ నవగ్రహ ప్రతిష్ఠా



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**– కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ వరసిద్ధి వినాయక మరియు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ హెూమ్స్ కాలనీ మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన కోలన్ హనుమంత్ రెడ్డి వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిరా , మహిళ జనరల్ సెక్రటరీ యశోద మరియు కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిందితునికి 6 సం"రాల జైలు శిక్ష




**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన దయ్యపు శివ తండ్రి దయ్యపు రామకృష్ణ కు వనపర్తి జిల్లా న్యాయస్థానం ఆరు సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల ఫైన్ ఖరారు. చేశారు. స్థానిక ఎస్సై కే రాణి వివరాల ప్రకారం దయ్యపు శివ అనే వ్యక్తికి భార్యను వేధించి మరణానికి కారణమైన కేసులో జిల్లా న్యాయస్థానం జడ్జి సునీత శిక్ష ఖరారు చేసినట్లు కే.రాణి న్యాయస్థానం కానిస్టేబుల్ రాజేందర్ తెలిపారు.

## ఎస్.జి. గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం



**అక్షర విజేత,దుండిగల్ :**– దుండిగల్ మున్సిపాలిటీ లోని సరేగూడెం ప్రాంతంలో ఆధునిక వసతులతో నిర్మితమైన ఎస్.జి. గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ రెస్టారెంట్‌ను కాంగ్రెస్ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.అనంతరం కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో సమయాన్ని ఆనందంగా గడిపేందుకు మంచి వేదిక అవుతుంది. శుభ్రమైన వాతావరణం, రుచికరమైన భోజనంతో కస్టమర్లకు ఉత్తమ సేవ అందించడమే మా లక్ష్యం అని అన్నారు.ఈ రెస్టారెంట్‌లో దక్షిణ భారతీయ, ఉత్తర భారతీయ, చైనీస్ తదితర వంటకాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకుల ప్రేమ్ కుమార్, కావాలి గణేష్ ,సాదు యాదవ్, కుమారి యాదవ్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కుల వృత్తులను కాపాడుకుందాం
# మహేశ్వరం నాయి బ్రాహ్మణ సంఘం



**అక్షర విజేత మహేశ్వరం :** కుమ్మరి, చాకలి, మంగలి వంటి కులాల పై తరతరాలుగా కుల వృత్తిని నమ్ముకుని జీవన విధానం కొనసాగిస్తున్న కులవృత్తులను కాపాడాలని నాయి బ్రాహ్మణ పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ అయింది రేపు వేరే కులస్తుల పైన కూడా కావచ్చు అని ఇకపై కులవృత్తుల పొట్ట కొట్టొద్దున్ని అన్నారు,అలాగే నాచురల్ ఎయిర్సెల్ ఓపెన్ చేసిన సబితా ఇంద్రారెడ్డి,ని ఖండిస్తూ మా కులవృత్తులను కాపాడాలని కోరారు, వేరే ఇతర కులస్తులు ఆ కులవృత్తుల పైకి వస్తే మా పొట్ట కొట్టినట్టు అవుతుంది మా జీవన ఉపాధి పోతుంది మా కులవృత్తులను మాకు ఇవ్వండి మమ్మల్ని కాపాడండి అంటూ ఆవేదన చెందారు. వేరే ఇతర కులస్తులు పెట్టిన నాచురల్ సెల్లోనే ఎలా ఓపెన్ చేస్తారు అంటూ డిమాండ్ చేస్తూ మీరే ఇలా వేరే వాళ్ళకి సపోర్ట్ చేస్తే మా కులస్తులు ఏమైవ్వాలి దానిపైన ఆధారపడిన మా జీవన ఏమైపోవాలి అంటూ ప్రశ్నిస్తూ ప్రశ్నించారు, కావున మీరు ఓపెన్ చేసిన సెలూన్ దీనిపై మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అంటూ అన్ని కులాల వర్గాల వారు తేల్చి చెప్పారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

### ఏవో చంద్ర దీపక్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలానికి ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్ 154,క్నాప్సాక్ హ్యాండ్ స్ప్రేయర్ 25,సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 2,బ్రష్ కట్టర్ 02,పవర్ టిల్లర్ 01,రోటావేటర్ 09,స్ట్రా బాయిలర్ 02,పవర్ వీడర్ 01,డిస్కో హారో,ఎంబి ప్లగ్ 11 పరికరాలు అందుబాటులో ఉన్నాయని,సన్న,చిన్న కారు,ఎస్సీ, ఎస్టీ,మహిళా రైతులకు 50శాతం రాయితీ,మిగతా రైతులకు 40 శాతం రాయితీ పొందవచ్చునని,ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం,పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్లతో నడిపే యంత్రాలకు ట్రాక్టర్ ఆర్ సి బుక్ జిరాక్స్,డిడి వివరాలతో ఆగస్టు 12 వ తారీకు లోపు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏవో చంద్రదీపక్ తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తల్లిపాల వారోత్సవాలు భాగంగా సోమవారం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఇబ్రహీంపట్నం - సీడీపీవో వినీతా దేవి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం 4 అంగన్వాడి సెంటర్ లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించనైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకి 6 నెలలు దాటిన తర్వాత తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలి. అంగన్వాడిలో ఇచ్చే బాలమృతం రోజు 100 గ్రాములు బిడ్డకు ఇవ్వాలని, సరైన మోతాదుతో పాటు పరిశుభ్రత పాటిస్తూ బిడ్డకు ఆహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ పల్లవి, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, బాలమణి పాల్గొన్నారు

# ప్రజావాణికి 143 ఫిర్యాదులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 143 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంభాని నగర్ నాలుగవ అంగన్వాడి
# సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన 19 వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి





**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ సంభాని నగర్ 4 వ అంగన్వాడి సెంటర్ లో "తల్లిపాల వారోత్సవాలు" భాగంగా అన్నప్రాసన చేయడం జరిగింది. ఆరు నెలల్లోపు బిడ్డలకు సరైన సమయంలో అనుబంధ ఆహారం మొదలుపెట్టడంపై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీ మరియు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ , ఐసిడిఎస్ సిడిపిఓ , వీరభద్రమ్మ మేడం, సూపర్వైజర్ , కోటేశ్వరి మేడం , అంగన్వాడి టీచర్ ఏ నాగమణి, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, పిల్లలు మరియు మదర్స్ పాల్గొనడం జరిగింది.

# సమన్వయంతో డీ-వార్మింగ్ డేను విజయవంతం చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నులిపురుగుల నివారణ మాత్రను 0 %-% 19 వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరికి అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీ-వార్మింగ్ డే కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు, మదరసాలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రను అందించాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలలో రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడడానికి అల్బెండజోల్ మాత్ర దోహదపడుతుందని అన్నారు. ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీ-వార్మింగ్ డే కార్యక్రమం గురించి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలలో మైకుల ద్వారా, మున్సిపల్ పట్టణాలలో చెత్త సేకరణ వాహనాలలో అనౌన్స్ మెంట్ ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెల 9, 11 వ తేదీలలో రెండు రోజుల పాటు తప్పనిసరిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల నోటీసు బోర్డులు, బ్లాక్ బోర్డులపై డీ-వార్మింగ్ డే కార్యక్రమం గురించి రాయించాలని అన్నారు. ఆహార పదార్థాలు తినే ముందు పిల్లలు చక్కగా చేతులు శుభ్రం చేసుకునేలా పాఠశాలల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. బాలల సంరక్షణ కేంద్రాలు, రెస్క్యూ హోంలు, అనాథ బాలల ఆశ్రమాలలో కూడా విధిగా డీ-వార్మింగ్ కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. విద్య, వైద్యరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు మెప్మా, ఐకేపి, మున్సిపల్ సిబ్బంది, ఐ.ఎం.ఏ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆయా సంస్థల వారీగా మండల స్థాయిలో కూడా సన్నాహక సమావేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 11న అన్ని చోట్ల అల్బెండజోల్ మాత్రలు ప్రతి విద్యార్థికి వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారిస్తూ, ఒకవేళ ఎవరైనా తప్పిపోతే అలాంటి వారిని సైతం గుర్తించి మలివిడతగా ఈ నెల 18న నులి పురుగు నివారణ మాత్ర వేయించాలని అన్నారు. ఇదివరకు డీ-వార్మింగ్ డే కార్యక్రమం అమలు కాని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ, ఈ నెల 11న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,05,443 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. మాత్ర వేసుకున్న తదుపరి ఎవరికైనా వాంతులు అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసరమైతే సమీప ఆసుపత్రి, పీ.హెచ్.సికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే అన్ని ప్రాంతాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని అన్నారు. ఈ సందర్భంగా డీ-వార్మింగ్ డేను పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీపీఓ శ్రీనివాస్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్, డీడబ్ల్యుఓ రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మార్కెట్ ను శనివారం కూడా వ్యాపారా లావాదేవీలను కొనసాగించాలి

ంమిర్చి మార్కెట్ ను జాతీయస్థాయి ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాన్ని సిపిఎం స్వాగతిస్తుంది. సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం 3 టౌన్ :** ఖమ్మం పత్తి మార్కెట్ ను శనివారం కూడా వ్యాపారాలు కొనసాగించాలి. మిర్చి మార్కెట్ ను జాతీయస్థాయి ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాన్ని సిపిఎం స్వాగతిస్తుంది అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ మరియు వ్యాపార వర్గాల కమిటీల ఆధ్వర్యంలో మార్కెట్లో నెలకొన్న సమస్యలపై ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు , వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ వ్యాపార వర్గాల నాయకులు పార్టీ ప్రతినిధి బృందంతో కొత్తగా నిర్మాణం చేపట్టబోయే మోడల్ మార్కెట్ ని పర్యవేక్షించడం జరిగింది. పలు సమస్యలపై మార్కెట్ చైర్మన్ కు వైస్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన తర్వాత మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదివరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శనివారం కూడా పతి మార్కెట్ ని వ్యాపార లావాదేవీలను నడిపేవారు ఒక సంవత్సరం కాలంగా శనివారాన్ని పత్తి మార్కెట్ బందు చేయడం జరిగింది దీనివలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు శనివారం రోజు ఇతర సరుకులు పెసలు కందిపప్పు, మొక్కజొన్నలు, శనక్కాయలు, మినుములు ఇలాంటి పంటలతో పాటు పత్తిని కూడా తీసుకోచ్చుకుంటే రైతులకు ఒకేసారి రెండు పంటలు అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు శనివారం మార్కెట్ లేనందువలన రైతులు రెండుసార్లు మార్కెట్ కి రావాల్సి వస్తుంది అలాగే కమిషన్ వ్యాపారస్తులు కూడా ఖరీదారులు కూడా శనివారం లేకపోవడం వలన వారు రైతులకు వచ్చిన పంటను రెండుసార్లు అమ్మకానికి రావాల్సి వస్తుంది కావున శనివారం మార్కెట్ ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. పత్తి మార్కెట్ కూడా పత్తి దిగుమతి చేయడానికి సపరేటు షెడ్యూల్ ఏర్పాటు చేయాలని వాడికి నెంబర్లు కేటాయించాలని ఆ నెంబర్ల ప్రకారం కమిషన్ దారులకు ఖరీదుదారులకు తెలియజేసే విధంగా ఉండాలని వారు కోరారు.అంతేకాకుండా కొత్తగా నిర్మాణం చేపట్టబోయే మోడల్ మార్కెట్ అంతర్జాతీయ ప్రమానాలతో నిర్మాణాన్ని చేపట్టడం సిపిఎం స్వాగతిస్తుందని అలాగే అనేక సందర్భాలలో మార్కెట్లు రైతులు కనుగుణంగా వ్యాపారస్తులు కనుగుణంగా మార్కెట్ని విస్తారంగా చేయాలని రైతులు సరుకు వర్షాకాలం తడవకుండా షెడ్లు నిర్మాణం చేపట్టాలని మార్కెట్లో రైతులకు విశ్రాంతి భవనాన్ని అలాగే ఆసుపత్రిని మందులను డాక్టర్ను కూడా ఉంచాలని పలు దఫాలుగా మార్కెట్ చైర్మన్ లకు అధికారులకు మంత్రులకు సిపిఎం పార్టీ విన్నవించడం జరిగింది. గతంలో మిర్చి సీజన్లో మిర్చి మార్కెట్ నిండిపోయి బయట రోడ్లమీద కూడా మిర్చి బస్తాలను రైతులు పెట్టడం జరిగింది అప్పుడు చుట్టుప్రక్కల ఉన్న ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయినారు ట్రాఫిక్ కూడా అంతరాయం కలిగింది అందుకని ఇప్పుడు చేపట్టబోయే మోడల్ మార్కెట్ నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అలాగే మోడల్ మార్కెట్లో నిర్మించబోయే కోల్డ్ స్టోరేజ్ ను రైతులకి అందుబాటులో ఉండేటట్లు కేవలం రైతుల సరుకులు కోల్డ్ స్టోరేజ్ లో ఉంచేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మార్కెట్లో మిర్చి శాంపిల్స్ కు వేరే షెడ్లు కేటాయించాలని అలాగే దిగుమతి కమిషన్స్ లైసెన్స్ లను ఐదు సంవత్సరాలు ఓసారి రెన్యువల్స్ చేయాలని కోరుతూ గతంలో మార్కెట్ను ఇక్కడి నుంచి తరలించాలని చూస్తే సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి ఖమ్మం త్రీ టౌన్ లోనే మార్కెట్ ఉండేటట్లు చేసి ఈరోజు మోడల్ మార్కెట్ నిర్మాణం అయ్యే దిశగా సిపిఎం పని చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, 31 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు యర్రా గోపి, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్, యర్రా రంజిత్, మిర్చి శాఖ మాజీ కార్యదర్శి వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, పోతురాజు జార్జి,చాంబర్ ఆఫ్ కామర్స్ ఈసీ సోమవారపు సుధీర్ , షేక్ బాబు, యర్రా మల్లికార్జున్,షేక్ ఖాసిం, సారంగి పాపారావు, యర్రా నగేష్,మేడేబోయిన లింగయ్య, పగడాల మోహన్రావు, బండ్లమూడి వెంకటేశ్వరరావు, చెడే వెంకటేశ్వరరావు, పత్తిపాక వెంకట్ రాములు, ఊట్ల వెంకటేశ్వరరావు, కందిబండ నరసింహారావు, మేటికల ఈశ్వర్, సుగ్గల శ్రీను, షేక్ ఖాదర్ బాబు, షేక్ సైదులు, కణతం అప్పారావు, సుంకా సైదులు, పెద్దోజు ఉపేంద్ర చారి, బండారు సునీత, తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



### అభివృద్ధి పనులు, భూభారతి దరఖాస్తులపై అధికారులతో సమీక్ష
### పీ.హెచ్.సీ, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎరువుల గోడౌన్ తనిఖీ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రెంజల్ మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీరన్నగుట్ట లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. యూడైస్ లో అందరు విద్యార్థుల నమోదు పూర్తయ్యిందా అని ఆరా తీశారు. కిచెన్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న గదులను తొలగింపజేయాలని ఆదేశించారు. కిచెన్, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్.ఎం లను ఆదేశించారు. బాలుర కోసం టాయిలెట్స్, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను, అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. పీ.హెచ్.సీలో మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో లేకపోవడంతో వారి గురించి అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, సిబ్బంది హాజరును పరిశీలించారు. విధులలో లేని వారికి అటెండెన్స్ రిజిస్టర్ లో కలెక్టర్ స్వయంగా ఆబ్సెంట్ వేసి, డీఎంహెచ్ఓ కు గైర్హాజరు అయిన డాక్టర్లు, సిబ్బంది వివరాలు పంపించారు. రెంజల్ అంగన్వాడీ కేంద్రంలో కూడా టీచర్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, తగు చర్యలు తీసుకోవాలని సీడీపీఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసి ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీరాజ్ ఏ.ఈ లతో సమీక్షించారు. ఎన్ని పనులు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, అన్ని పనులు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, వాటి ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష జరపాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఆర్ అండ్ బీ తదితర ఇంజనీరింగ్ విభాగాల ఏ.ఈ ల క్షేత్రస్థాయి సందర్శనలకు సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో మూవ్ మెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో దీనిని విధిగా అమలుపర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఎంపీఓ ను ఆదేశించారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నివాస ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రే జరిపించాలని సూచించారు. అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# తుంబురీశ్వర ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**అక్షరవిజేత,టేక్మాల్ :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి 11 శతాబ్ద తుమ్మరీశ్వర ఆలయంలో సోమవారం రోజున జహీరాబాద్, పిట్లం బిచ్కుంద, మునిపల్లి, హైదరాబాద్, వివిధ ప్రాంతాల నుండి భక్తులుఅధిక సంఖ్యలో వచ్చి స్వయంభు లింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భజన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగ మారింది. సందర్భంగా ఆలయ పూజారి అరుణ్ పంతులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆచారమని ఈ మాసంలో శివుని అనుగ్రహం కోసం భక్తులు ఉపవాసం ఉండి, శివలింగానికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహిస్తారు. దానధర్మాలు చేస్తారు. శ్రావణ మాసం శివునికి ఎంతో ప్రీతికరమైనదిగా భావిస్తారు. శ్రావణ మాసంలో వచ్చే ప్రతి సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది భావిస్తారు.ఈ రోజున శివ భక్తులు ఉపవాసం ఉండి, శివలింగానికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శ్రావణ మాసంలో మహిళలు వరలక్ష్మీ వ్రతం, మంగళగౌరీ వ్రతం వంటి వ్రతాలు ఆచరిస్తారు. ఇవి కూడా శివపార్వతుల అనుగ్రహం కోసం చేస్తారు.శ్రావణ మాసంలో శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచామృతం వంటి వాటితో అభిషేకం చేయడం శుభప్రదంగా భావిస్తారు.శివలింగానికి బిల్వ పత్రాలు సమర్పించడం కూడా శివునికి ఎంతో ప్రీతికరమైనది. బిల్వ పత్రాలపై "ఓం నమః శివాయ" అని రాసి సమర్పిస్తే మంచి ఫలితం ఉంటుందని నమ్ముతారు.శివలింగానికి ధూపం వేసి, దీపాలు వెలిగించి, నైవేద్యం సమర్పించడం కూడా శివ పూజా విధానంలోఒక భాగం శ్రావణ మాసంలో శివ పంచాక్షరి మంత్రాన్ని జపించడం కూడా మంచి ఫలితాలనిస్తుందని చెబుతారు.శ్రావణ మాసంలో దానం చేయడం ఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు.ప్రతి సోమవారం నిత్యాన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కోరుట్ల మండలం కల్లూరు గ్రామ లో రసూల్ షబానా ఇంద్రమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. గ్రామంలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చడమే లక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన కొనియాడారు. ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని జువ్వడి కృష్ణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మైపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టా

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** జిల్లా కేంద్రం లోని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్ర చికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు.ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యా దికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఏడి గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గ దర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్య క్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, , కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుంబురీశ్వర ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు





**టేక్మాల్(అందోల్ )అక్షర విజేత:-** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి 11 శతాబ్ద తుమ్మరీశ్వర ఆలయంలో సోమవారం రోజున జహీరాబాద్, పిట్లం బిచ్కుంద, మునిపల్లి, హైదరాబాద్, వివిధ ప్రాంతాల నుండి భక్తులుఅధిక సంఖ్యలో వచ్చి స్వయంభు లింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భజన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగ మారింది. సందర్భంగా ఆలయ పూజారి అరుణ్ పంతులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆచారమని ఈ మాసంలో శివుని అనుగ్రహం కోసం భక్తులు ఉపవాసం ఉండి, శివలింగానికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహిస్తారు. దానధర్మాలు చేస్తారు. శ్రావణ మాసం శివునికి ఎంతో ప్రీతికరమైనదిగా భావిస్తారు. శ్రావణ మాసంలో వచ్చే ప్రతి సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది భావిస్తారు.ఈ రోజున శివ భక్తులు ఉపవాసం ఉండి, శివలింగానికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శ్రావణ మాసంలో మహిళలు వరలక్ష్మీ వ్రతం, మంగళగౌరీ వ్రతం వంటి వ్రతాలు ఆచరిస్తారు. ఇవి కూడా శివపార్వతుల అనుగ్రహం కోసం చేస్తారు.శ్రావణ మాసంలో శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచామృతం వంటి వాటితో అభిషేకం చేయడం శుభప్రదంగా భావిస్తారు.శివలింగానికి బిల్వ పత్రాలు సమర్పించడం కూడా శివునికి ఎంతో ప్రీతికరమైనది. బిల్వ పత్రాలపై "ఓం నమః శివాయ" అని రాసి సమర్పిస్తే మంచి ఫలితం ఉంటుందని నమ్ముతారు.శివలింగానికి ధూపం వేసి, దీపాలు వెలిగించి, నైవేద్యం సమర్పించడం కూడా శివ పూజా విధానంలోఒక భాగం శ్రావణ మాసంలో శివ పంచాక్షరి మంత్రాన్ని జపించడం కూడా మంచి ఫలితాలనిస్తుందని చెబుతారు.శ్రావణ మాసంలో దానం చేయడం ఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు.ప్రతి సోమవారం నిత్యాన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

### తమ్మేళ్ల సమ్మయ్య గౌడ్ మృతి కల్లు

# గీత కార్మిక సంఘానికి తీరని లోటు

### అంత క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించిన కల్లు గీత కార్మిక జిల్లా కమిటీ.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** తాడ్వాయి మండలంలోని, కాటాపూర్ గ్రామానికి చెందిన తమ్మేళ్ల సమ్మయ్య గౌడ్ అకాల మరణం జిల్లా కల్లుగీత కార్మిక సంఘానికితీరని లోటని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనువాస్ గౌడ్ అన్నారు. సోమవారం అయన పార్ధవా దేహంపైనపూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈసందర్భంగా నర్సయ్య గౌడ్ రవిగౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూఒక పక్కన నవ తెలంగాణ రిపోర్టార్ గా పని చేస్తూ కల్లు గీత కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు గా పనిచేస్తుఎక్కడ మీటింగ్ ఉన్నా కచ్చితంగా గీత కార్మికుల ను తీసుకొని వచ్చేవాడని అన్నారు. ఆయన కుటుంబం కు సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్య నారాయణ గౌడ్ ,పులి రవిగౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్. మునిగాల ఉదయ్ గౌడ్, గండు రాజు గౌడ్, గండు రాంబాబు గౌడ్ గండు సదయ్య గౌడ్ ,పాలకుర్తి రవి గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు

### సంపూర్ణత అభియాన్ రాష్ట్ర అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు ములుగు జిల్లా టి.జి.ఓ.లు ఘన సన్మానం.




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయి లో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన లి"సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం"లిలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందు కు నడిపిద్దామని అన్నారు. అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ వో స్ జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి కోర్ కమిటీ నిర్మాణం



**అక్షర విజేత నర్సింహులపేట :** డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశం, సోమవారం రోజున హైదరాబాదులోని డి.ఎస్.ఎఫ్.ఐ ప్రధాన కార్యాలయంలో డిఎస్ఎఫ్ఐ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో నిర్వహించి, తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఏడుగురు సభ్యులతో కూడిన కోర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, నర్సింహులపేటకు చెందిన ఎర్ర దిలీప్ కుమార్ కు కోర్ కమిటీలో స్థానం, కల్పించి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల( ప్రధాన విశ్వవిద్యాలయాలకు) ఇన్చార్జిగా నియమించిన జాతీయ కమిటీ, ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యావ్యవస్థలో ఉన్నటువంటి సమస్యల పట్ల, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన డి ఎస్ ఎఫ్ ఐ జాతియ అధ్యక్షులు డాక్టర్ వివేక్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు కాళేశ్వరంపై మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను ప్రత్యేక స్క్రీన్ లలో వీక్షించాలి

### జిల్లావ్యాప్తంగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

### మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి

### మాజీ రాజ్యసభ సభ్యులు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్



**అక్షర విజేత సూర్యపేట్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ను ప్రత్యేక స్క్రీన్ ల ద్వారా నేడు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజల వీక్షణకు ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రె డ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, బొల్లం మల్లయ్య, నాయకులు ఒంటెద్దు నర్సింహ్మారెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# కల్వర్టు నిర్మించి ప్రజల సమస్యను పరిష్కరిస్తా

### 27వ వార్డులో మున్సిపల్ కమిషనర్ తో కలసి పెద్ద మురికి కాలువను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

### మాజీ కౌన్సిలర్ 29 వార్డు

### అనంతుల యాదగిరి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలోని తాళ్లగడ్డలో పలు ప్రాంతాలను కలిపేలా పెద్ద మురికి కాలువపై కల్వర్టును నిర్మించే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆ కాలనీలో ప్రజలు, ఆయా వార్డుల కౌన్సిలర్ల కోరిక మేరకు సోమవారం పట్టణంలోని తాళ్లగడ్డలో పెద్ద మురికి కాలువను మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తో కలసి ఆయన పరిశీలించారు. ఈ కాల్వపై కల్వర్టు నిర్మాణంతో రెండు మూడు కాలనీలకు రహదారి ఏర్పాటు అవుతుందన్నారు. ప్రస్తుతం కాలువ దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై అధికారులు తగిన ఎస్టిమేషన్ వేసి కల్వర్ట నిర్మాణానికి పరిణాళికలు సిద్ధం చేయాల్సిందిగా కోరారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేయించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ,ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు సిరివెళ్ల శబరి, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, నాయకులు కెక్కిరేణి శ్రీనివాస్, బొడ్డు సాయి,రాపర్తి శ్రీనివాస్ బొడ్డు సాయి నర్సింగ్ నాగరాజు రాపర్తి లక్ష్మయ్య గుండ గాని పని తదితరులు ఉన్నారు.

# గృహలక్ష్మి డబ్బులు రాలేదు -ఇందిరమ్మ ఇల్లు రాలేదు



**అక్షరవిజేత,దుగ్గొండి :** గత ప్రభుత్వములో కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు ఇంటి ఇంటికి తిరిగి గృహలక్ష్మి లబ్దిదారులకు ఇచ్చిన ప్రొజిడింగ్ (గృహ అనుమతి పత్రం )వారి అందరికి డబ్బులు విడుదల చెయ్యాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గారికి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వాని డిమాండ్ చేసిన తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ తిమ్మంపేట గ్రామములో 23మంది గృహలక్ష్మి లబ్దిదారులకు సంబంధించి డబ్బులు కలెక్టర్ నిధులల్లో గత ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరిగింది. అట్టి నిధులను లబ్దిదారులకు అందివ్వాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు దాని ఊసే లేదు లబ్ది దారులు ఉన్న ఇండ్లను కూల్చివేసి అన్ని కూడా నిర్మాణ దశలో ఉండి మధ్యలోనే ఆపి వేయడం జరిగింది వర్షాల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామములోని లబ్ది దారులు మ్యాక సూరక్క, దండు మల్లికాంబ, బండి సంధ్య, దండు కలమ్మ, మ్యాక ఇంద్రమ్మ తదితరులు పాలుగోన్నారు.

## అవిసె గింజలను రోజుకు ఎన్ని తినాలి..? ఏ సమయంలో తింటే మేలు జరుగుతుంది..?



ఆరోగ్యంగా ఉండాలంటే మన రోజువారి ఆహారంలో పోషకాలు కలిగిన పదార్థాలు ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే అలాంటి పదార్థాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవిసె గింజలు కూడా ఒకటి. ప్రస్తుతం చాలా మంది గింజలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. కానీ ఏ గింజలను తినాలి, ఏ సమయంలో తినాలి, ఎంత తినాలి అనే విషయాలపై సరైన అవగాహన ఉండడం లేదు. అవిసె గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే ఈ గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులో లేదా 20 గ్రాముల వరకు తినవచ్చు. ఈ విత్తనాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇలా ఈ గింజలను తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

అవిసె గింజలలో ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ కూడా అధికంగానే ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు రోజూ ఈ గింజలను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**అధిక బరువు తగ్గేందుకు..**

అవిసె గింజలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే కొవ్వును కూడా శరీరం శోషించుకోదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అవిసె గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా ఈ గింజలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రోజూ అవిసె గింజలను తింటుంటే ఎంతగానో ఫలితం లభిస్తుంది.

**మోతాదుకు మించరాదు..**

అవిసె గింజల్లో లిగ్నన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. హార్మోన్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ గింజలను రోజూ తింటే ఫలితం ఉంటుంది. అవిసె గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులోనే తినాలి. అధికంగా తింటే మలబద్దకం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అజీర్తి కూడా వస్తుంది. ఈ గింజలను నీటిలో నానబెట్టి తింటే చాలా సులభంగా జీర్ణం అవుతాయి. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాల్సి ఉంటుంది. అవిసె గింజలను తింటే జీర్ణం అయ్యేందుకు నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు అవిసె గింజలను తినేముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

## అంజీర్ పండ్లను అసలు రోజులో ఏ సమయంలో తినాలి..? ఎన్ని తింటే మంచిది..?



ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ముఖ్యంగా పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నారు. అలాంటి వాటిల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. అంజీర్ పండ్లు మనకు రెండు రకాలుగా లభిస్తాయి. నేరుగా పండ్ల రూపంలో వీటిని తినవచ్చు. లేదా డ్రై ఫ్రూట్స్‌ను కూడా తినవచ్చు. అంజీర్ పండ్లు మనకు ఏడాది పొడవునా లభించవు. కానీ అంజీర్ డ్రై ఫ్రూట్స్ మాత్రం మనకు అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే ఆరోగ్యం కోసం అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను తినాలని తెలుసు. కానీ వీటిని అసలు రోజుకు ఎన్ని తినాలి.. ఏ సమయంలో తింటే మంచిది.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**బరువు తగ్గాలనుకుంటే..**

అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు ఈ పండ్లను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌లో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సైతం అధికంగానే ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి.


**ఎముకల ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఆర్థరైటిస్, ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధ సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి అంజీర్ పండ్లు మేలు చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను తినవచ్చు. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువ. పైగా వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**ఎన్ని తినాలి, ఎప్పుడు తినాలి..?**

అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను రోజుకు 2 లేదా 3 మాత్రమే తినాలి. అధికంగా తింటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. రాత్రి పూట 3 అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా తినడం వల్ల వాటిల్లో ఉండే పోషకాల శాతం పెరుగుతుంది. పైగా ఉదయం తింటే రోజంతటికీ కావల్సిన శక్తి లభించి ఉత్సాహంగా ఉంటారు. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక కొందరికి పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి వారు ఈ పండ్లను తినకూడదు. అంజీర్ పండ్లను తినడం వల్ల శరీరానికి ఐరన్ లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఇలా ఈ పండ్లతో అనేక లాభాలను పొందవచ్చు.

# తెలుగును తెలుగులో రాయలేమా?





మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట. అందుకే మండే సూర్యుడి వెలుగును సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం. మాట కూడా అంతటి సూర్యుడికి తక్కువేమీ కాదని భాష అంటున్నాం. మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష- ఆలోచనలు, భాష- సృజనాత్మకత, భాష- అభివృద్ధి ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది.

'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ్' అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తులేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి. 'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం.

సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. Ma taaja kurale konandi అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉం డాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి. మాయాబజార్లో పింగళి మాట 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం. వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి. ఏనాడో భాషా శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లెవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన విద్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లిషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ %తీఖఅంశ్రీఓవతీఖఅశీఅ%/ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి!


మన పొరుగున కర్ణాటక సముద్రతీరం మంగళూరు- ఉడిపి ప్రాంతాల్లో తుళు మాట్లాడతారు. తుళు ప్రత్యేక భాషే అయినా, కోటి మందికి పైగా తరతరాలుగా మాట్లాడుతున్నా ఇప్పుడు లిపి లేదు. కన్నడ లిపిలోనే తుళు భాషను రాయాలి. నిజానికి ఆరు వందల ఏండ్ల కిందటి దాకా తుళుకు ప్రత్యేక లిపి ఉండేది. అనేక కారణాల వల్ల ఆ లిపి అంతరించిపోయింది. కృష్ణదేవరాయల మాతృభాష తుళు. తుళు తన సొంత లిపిని మరిచిపోయి, కన్నడ లిపిలోకి కుచించుకుపోయినట్టు మన తెలుగు లిపి కూడా ఇంగ్లిషులోకి కుచించుకుపోయి సొంత లిపిని పూర్తిగా మరిచిపోయే రోజులు ఎంతో దూరంలో లేవు. ఒక లిపి ఏర్పడటానికి వేల ఏండ్ల సమయం పడుతుంది. మొనదేలిన రాయి ప్రవాహంలో ఒరుసుకుని, ఒరుసుకుని నున్నగా, గుండ్రంగా తయారైనట్టు తెలుగు లిపి కూడా గుండ్రంగా, అందంగా ఏర్పడింది. నవ్వుతున్నట్టు 'అ' అక్షరం ఎంత అందంగా ఉంటుంది? పురివిప్పిన నెమలిలా 'ఖ' ఉంటుంది. కీర్తికి పెట్టిన కిరీటంలా 'గ' ఉంటుంది. బుగ్గన సొట్టలా 'ఠ' ఉంటుంది. రాయంచలా 'హ' ఉంటుంది. తెలుగు వర్ణమాల అచ్చులు, హల్లుల అందం, అవి ఏర్పడిన పద్ధతి మనకు పట్టని పెద్ద గ్రంథం. భాషకు శాశ్వతత్వం ఇచ్చేది, తరతరాలకు భాషను అందజేసేది లిపి. మాట్లాడే మొత్తం భాషకు ఒక్కోసారి లిపి చాలకపోవచ్చు. తెలుగులో దాదాపుగా మాట్లాడే భాషకు తగిన, బాగా దగ్గరైన వర్ణమాల ఉంది. అంత నిర్దుష్టమైన, నిర్దిష్టమైన లిపి తెలుగుకు ఉన్నది. ముత్యాల్లాంటి, రత్నాల్లాంటి తెలుగు అక్షరాలు మనకెందుకో వికారంగా కనిపిస్తాయి. అసహ్యించుకోవాల్సినవిగా అనిపిస్తున్నాయి. వాడకూడనివిగా అనిపిస్తాయి. తెలుగు భాష అవసరాలకే అయినా తెలుగు లిపిలో రాయడం తక్కువతనంగా అనిపిస్తుంది. తెలుగుకు తెలుగు లిపే అంటరానిదిగా అవుతున్నది. తెలుగును ఇప్పుడు ఇంగ్లిషులో రాయడం ఫ్యాషన్, మర్యాద, ట్రెండ్%ొ% అన్నింటికీ మించి తెలుగు భాషను తెలుగు లిపిలో నే రాసే మైనారిటీ జాతి మీద భవిష్యత్తు లో దాడులు జరుగకుండా గట్టి భద్రత కల్పించాలి!

# తెలుగు, ఉర్దూ భాషల స్నేహవారధి



'మా సదాశివ మాస్టారు' అంటూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గర్వంగా పిలుచుకునే డాక్టర్ సామల సదాశివ సాహిత్య ప్రపంచానికీ, యావత్ తెలంగాణకూ గర్వకారణం. నిరాడంబరతకు నిలువెత్తు రూపంలా నిలిచిన సామల సారు ఉర్దూ మీడియంలో చదువుకున్నా తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్లం, పారసీ, మరాఠీ భాషల్లో లోతైన పాండిత్యం ఉన్నవారు. కవిగా, రచయితగా, అనువాదకుడిగా, చిత్రకారుడిగా బహుముఖ ప్రజ్ఞావంతుడు. 'అతడి మాట సూది వంటిది, మనసు దూది వంటిది' అని సదాశివ వ్యక్తిత్వం గురించి చెప్తారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని అసిఫాబాద్ జిల్లా (ఇప్పుడు కుమ్రంభీం) దహెగాం మండలంలోని 'తెనుగుపల్లె'లో 1928, మే 11వ తేదీన సామల సదాశివ జన్మించారు. చదువుకున్న కుటుంబమే కాబట్టి ఆయన చిన్నప్పుడే మహాభారతం, బసవపురాణం, కళాపూర్ణోదయాది గ్రంథాలను చదివారు. తండ్రి నాగయ్య తన ఉద్యోగానికి రాజీనామా చేయడంతో సదాశివ 19వ ఏటనే ఉపాధ్యాయుడై, ఉద్యోగం చేస్తూనే ఎంఏ బీఈడీ పూర్తిచేసి ప్రమోషన్లు పొందుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల (భద్రాచలం)లో ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేశారు. 'ఆంధ్ర బిల్హణ' కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రోద్బలంతో సదాశివ తన 21వ ఏట అన్ని కులాల భేదాలను నిరసిస్తూ అందరూ సమానమని చెప్పే 'ప్రభాతం' అనే పద్యకావ్యాన్ని రాశారు. 1950లలో 'సాంబశివ శతకం' రాశారు. 'అపశృతి', 'రేవతి' నవలలు రాశారు. 'అంబాపాలి' (ఆమ్రపాలి), 'సర్వస్వ దానము', 'పశ్చాత్తాపము', 'మీరాబాయి', 'మంచిమాటలు' వంటి రచనలు చేశారు. మిత్రుడు వి.హనుమంతరావుతో కలిసి 'వృషభగిరి నివాస వెంకటేశా' అనే శతకరచన చేశారు. 'భారతి', 'ఆంధ్రప్రభ', 'ఆంధ్రభూమి', 'వార్త', 'గీటురాయి', 'సియాసత్' వంటి పత్రికల్లో వందలాది ఉర్దూ, తెలుగు వ్యాసాలు రాశారు. తెలుగు, ఉర్దూ భాషల మధ్య స్నేహవారధిగా నిలిచారు. సురవరం సూచనతో సదాశివ పద్య రచనలు వదిలిపెట్టి అనువాదరంగంలోకి ప్రవేశించారు. 1963లో ఎహతేషామ్ హుసేన్ హిందీ రచననూ, హజ్రత్ అమ్జద్ హైదరాబాదీ రుబాయీలనూ, 1967లో పారసీ భాషలోని జలాలుద్దీన్ రూమీ 'మస్నవి'నీ, మరాఠీ కవి కేశవసుత్ జీవిత చరిత్రను తెలుగులోకి అనువదించారు. 'మీర్జాగాలిబ్ జీవితం- సాహిత్యం', 'ఉర్దూ కవుల కవితా సామగ్రి', 'పారసీ కవుల ప్రసక్తి' వంటి గ్రంథాలు రచించి తెలుగు వారికి పరిచయం చేసి సాహిత్య పరిధిని పెంచారు. 1974 నుంచి 1994 వరకూ సదాశివ ఉర్దూ రచనలు మాత్రమే చేశారు. ఆ తర్వాత 'ఆంధ్రప్రభ' వారపత్రిక సంపాదకుడు వాకాటి పాండురంగారావు హిందూస్థానీ సంగీతంపై, గాయనీ గాయకులపై సామల సదాశివతో వ్యాసాలు రాయించారు. అవి 'మలయ మారుతాలు' గ్రంథంగా రూపుదిద్దుకున్నాయి. ఆ తర్వాత ఏడాది పాటు రాసిన సంగీత సంబంధిత వ్యాసాలు 'సంగీత శిఖరాలు' గ్రంథంగా వచ్చాయి. 'స్వర లయలు' అనే ఇంకో పుస్తకాన్నీ ప్రకటించారు. దీనికే (సామల 83వ ఏట) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. 'వార్త' సంపాదకుడు కె.రామచంద్రమూర్తి సదాశివ జీవిత జ్ఞాపకాలను 'ఆదివారం వార్త'లో సీరియల్‌గా రాయించారు. అవన్నీ 'యాది' పేరిట పుస్తకంగా వచ్చాయి. 8వ తరగతి తెలుగువాచక పాఠ్య గ్రంథకర్తగా ఆదివాసీ ముద్దుబిడ్డ, 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాడి అమరుడైన కుమ్రంభీం పాఠాన్ని అందులో చేర్చి, అతడి గురించి అందరికీ విస్తృతంగా తెలిసేలా చేశారు సదాశివ. డాక్టర్ సదాశివ కొత్త తరంతోనూ చాలా సన్నిహితంగా ఉండేవారు. సాహిత్యం, కవిత్వంలో ఆధునిక ధోరణులను ఆహ్వానిస్తూ ఉండేవారు. కొత్త కవులు ఇంటికొస్తే వాళ్లతో గంటల సేపు సాహిత్య చర్చలు చేసేవారు. అచ్చమైన తెలంగాణ మాండలికంలో మాట్లాడే సదాశివ లేకుండా ఏ సభా జరిగేది కాదు. తన 84వ ఏట 2012, ఆగస్టు 7వ తేదీన డాక్టర్ సామల సదాశివ స్వర్గస్థులయ్యారు. తన రచనల ద్వారా సామల సదాశివ చిరంజీవులు. (2025, ఆగస్టు 7వ తేదీన సామల సదాశివ 13వ వర్ధంతి)

## వర్షాకాలం ఈ విషయాల్లో తప్పకుండా జాగ్రత్తగా ఉండాలి..! ఎందుకో తెలుసా..?



వర్షాకాలం మొదలైనప్పుడు.. మన ఆరోగ్యానికి మాత్రమే కాదు.. మన ఇల్లుకు కూడా రక్షణ అవసరం. వరుసగా కురుస్తున్న వర్షాలు ఇంటి నిర్మాణానికి హానికరం కావచ్చు. గోడలు తడవడం, పైకప్పు లీక్ అవ్వడం, కరెంట్ షాక్ ప్రమాదం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.వర్షాకాలంలో మనం బయట మాత్రమే కాదు.. ఇంట్లో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే భారీ వర్షాలకు మన ఇల్లు, అందులో ఉండే మనం ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. మీకోసం కొన్ని ముఖ్యమైన చిట్కాలను తీసుకొచ్చాను. వాటి గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**ఎలక్ట్రిక్ షాక్ నుంచి జాగ్రత్త**

వర్షాకాలంలో గోడలు తడిసిపోవడం కామన్. దీనివల్ల గోడల్లో ఉండే కరెంట్ వైర్లు కూడా తడిచిపోతాయి. ఇలాంటప్పుడు షార్ట్ సర్క్యూట్‌లు, ఎలక్ట్రిక్ షాక్‌లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే ఇంట్లోని స్విచ్ బోర్డులు, ప్లగ్ పాయింట్లు, వైర్లను బాగా చెక్ చేసుకోండి. ఏ చిన్న డౌట్ వచ్చినా ఎలక్ట్రీషియన్‌ని పిలిచి రిపేర్ చేయించుకోండి.

**గోడలపై బూజు, వాసన వస్తే..**

వర్షం వల్ల గోడలు, పైకప్పు తడిస్తే బూజు పట్టి, పెయింట్ ఊడిపోతుంది. అలాగే ఇంట్లో ఒక రకమైన తడి వాసన వస్తుంది. దీన్ని ఇగ్నోర్ చేస్తే అది ఆరోగ్యానికి హానికరం. ఈ బూజు వల్ల శ్వాస సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంది. అందుకే గోడలపై ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పెయింటర్‌ని పిలిచి రిపేర్లు చేయించుకోండి. పెద్ద డ్యామేజ్ అవ్వకుండా జాగ్రత్త పడండి.

**విండోస్, డోర్స్ జాగ్రత్త**

వర్షకాలంలో కిటికీలు సరిగ్గా మూసుకోకపోవడం వల్ల నీరు లోపలికి వస్తుంది. అలాగే కిటికీల చుట్టూ దుమ్ము పేరుకుంటే అది అడ్డుపడి నీరు బయటికి వెళ్లదు. అందుకే కిటికీలను క్లీన్‌గా ఉంచుకోండి. అంతే కాదు ఇంట్లో టైల్స్ పగిలిపోయినా.. పైకప్పులో పగుళ్లు ఉన్నా వెంటనే రిపేర్ చేయించుకోండి. లేకపోతే వర్షపు నీరు లోపలికి వచ్చి ఇల్లంతా డ్యామేజ్ అవుతుంది.

**టెర్రస్, బాల్కనీ క్లీనింగ్ మస్ట్**

టెర్రస్, బాల్కనీలో వర్షపు నీరు నిలిచిపోతే అది పైకప్పు పగుళ్ల ద్వారా లోపలికి వచ్చి గోడలను తడిపేస్తుంది. దీని వల్ల ఇంటి నిర్మాణం వీక్ అవుతుంది. కాబట్టి టెర్రస్, బాల్కనీలను ఎప్పుడూ క్లీన్‌గా ఉంచుకోండి. నీరు నిలిచిపోకుండా డ్రెయినేజీ పైపులు బాగా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోండి.

**ఇంటికి దూరంగా వర్షపు నీరు**

వర్షపు నీరు ఇంటి చుట్టూ నిలిచిపోతే అది పునాదుల బలహీనతకు కారణమవుతుంది. అందుకే ఇంటి చుట్టూ వర్షపు నీరు నిలవకుండా చూసుకోండి. డ్రెయినేజీ సిస్టమ్ సరిగ్గా ఉండేలా జాగ్రత్త పడండి. ఈ చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. మీరు వర్షాకాలంలో మీ ఇంటిని, మీ కుటుంబాన్ని సేఫ్‌గా కాపాడుకోవచ్చు.

## సైలెంట్‌గా కస్టమర్లకు షాక్ ఇచ్చిన బీఎస్ఎన్ఎల్.. ఆ రీఛార్జ్ ప్లాన్‌లో కీలక మార్పులు..




బీఎస్ఎన్ఎల్ మరోసారి కస్టమర్లకు షాక్ ఇచ్చింది. రూ.147 రీఛార్జ్ ప్లాన్‌లో మార్పులు చేసింది, ఈ ప్లాన్ ప్రయోజనాలను కంపెనీ తగ్గించింది. మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ ఉపయోగిస్తుంటే.. రీఛార్జ్ చేసే ముందు, ఈ ప్లాన్‌లో ఏ మార్పులు జరిగాయో తెలుసుకోవడం చాలా అవసరం. కొంత కాలంగా BSNL సూపర్ ఆఫర్లతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తుంది. గతేడాది ఆ కంపెనీలు రేట్లు పెంచడంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లారు. దాంతో ఈ సంస్థ కస్టమర్ల సంఖ్య భారీగా పెరిగింది. అందుకు తగ్గట్లే ఆఫర్లు కూడా ప్రకటిస్తుంది. ఇటీవలే రూ.197 ప్లాన్‌లో మార్పులు చేసి కస్టమర్లకు షాక్ ఇచ్చిన బీఎస్ఎన్ఎల్.. ఇప్పుడు మరో ప్లాన్‌లోనూ అటువంటి మార్పులే చేసింది. రూ.147 చౌక ప్లాన్ ప్రయోజనాలను తగ్గించి కస్టమర్లకు మరో షాక్ ఇచ్చింది.రూ.147 ప్లాన్‌కు సంబంధించిన వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**రూ.147 ప్లాన్ మార్పులు ఇవే..**

రూ.147 బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌తో.. మీరు ఇప్పుడు 10 హై స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ 25 రోజుల వ్యాలిడిటీతో అందుబాటులో ఉంది. కానీ ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే.. మీరు ఈ ప్లాన్‌తో %బామీ% ప్రయోజనాన్ని పొందలేరు. డేటా పరిమితి పూర్తయిన తర్వాత 40%కి తగ్గించబడుతుంది.

**పాత ప్రయోజనాలు:**

గతంలో రూ.147 ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో ఉండేది. డేటా, కాలింగ్ ప్రయోజనాలలో ఎటువంటి మార్పు లేదు. కానీ వ్యాలిడిటీ 5 రోజులు తగ్గించింది.

**పెరిగిన రోజువారీ ఖర్చు..**

వ్యాలిడిటీ తగ్గింపుతో ఈ ప్లాన్ ఇప్పుడు ఖరీదైనదిగా మారింది. ఎందుకంటే ఇప్పుడు రోజువారీ ఖర్చు పెరిగింది. గతంలో 30 రోజుల వ్యాలిడిటీ రూ.147 ధరకు రోజువారీ ఖర్చు రూ.4.90గా ఉండేది. ఇప్పుడు 25 రోజుల వ్యాలిడిటీకి రూ.147 ధరకు.. ఈ ప్లాన్ యొక్క రోజువారీ ఖర్చు రూ.5.88కి పెరిగింది. అంటే ఈ ప్లాన్ యొక్క రోజువారీ ఖర్చు దాదాపు రూ.1 పెరిగింది. బీఎస్ఎన్ఎల్ యొక్క టారిఫ్‌లు ఇప్పటికీ అత్యంత పొదుపుగా ఉన్నాయి. కానీ జియో, ఎయిర్‌టెల్‌తో కంపెనీ పోటీ పడలేకపోతుంది. 4% రోల్‌అవుట్ పూర్తయిన తర్వాత 5%కి అప్‌గ్రేడ్‌పై బీఎస్ఎన్ఎల్ ఫోకస్ పెట్టనుంది.

## అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు ఏంటో తెలుసా? భారత్‌లో ఎంత?




ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు చాలా ఉన్నాయి. అక్కడ ప్రజలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వానికి పన్నుగా ఇవ్వాలి. ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు ఏంటో తెలుసుకుందాం. భారతదేశంలో మీరు పన్ను.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే ప్రక్రియ భారతదేశంలో ప్రారంభమైంది. ఈసారి చివరి గడువు తేదీ 15 సెప్టెంబర్ 2025. అదే సమయంలో ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో ITR-2, ITR-3 ఫారమ్‌లు కూడా యాక్టివేట్ చేశారు. దీని కారణంగా %×ు=% దాఖలు చేసే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు చాలా ఉన్నాయి. అక్కడ ప్రజలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వానికి పన్నుగా ఇవ్వాలి. ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు ఏంటో తెలుసుకుందాం. భారతదేశంలో మీరు 39% పన్ను చెల్లించాలి. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయపు పన్ను ఐవరీ కోస్ట్‌లో విధిస్తారు. ఇక్కడ, అధిక ఆదాయ సమూహంలోని వ్యక్తులు తమ ఆదాయంలో 60 శాతం వరకు పన్నుగా చెల్లించాలి.

**ఫిన్లాండ్ 56.95%:** నార్డిక్ దేశాలు అద్భుతమైన సంక్షేమ వ్యవస్థకు ప్రసిద్ధి చెందాయి. ఫిన్లాండ్‌లో దాదాపు 57 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రతిగా ఉచిత విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత కూడా అందుబాటులో ఉన్నాయి.

**జపాన్ 55.97%:** జపాన్‌లో ఆదాయపు పన్ను రేటు దాదాపు 56 శాతం. కానీ ఇక్కడి వ్యవస్థ అద్భుతంగా ఉంది. అది ఆరోగ్య సేవలు అయినా, ప్రజా రవాణా అయినా. అధిక పన్ను చెల్లించాల్సిందే.

**డెన్మార్క్ 55.9%:** డెన్మార్క్‌ను తరచుగా ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశం అని పిలుస్తారు. దీనికి అతిపెద్ద కారణం దాని బలమైన సంక్షేమ వ్యవస్థ. 55.9% పన్ను ఉన్నప్పటికీ, ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే వారికి అధిక నాణ్యత గల సేవలు లభిస్తాయి.

**ఆస్ట్రియా 55%:** ఆస్ట్రియాలో 55% వరకు పన్ను చెల్లించాలి. ఇక్కడి సంస్కృతి, పరిశుభ్రత, సామాజిక నిర్మాణం చాలా బలంగా ఉన్నాయి.

**బెల్జియం 53.7%:** బెల్జియంలో పన్ను రేటు 53.7%. కానీ ఇక్కడ ఆరోగ్య సంరక్షణ, రవాణా, సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉండటం ఒక ప్రయోజనం.

**స్వీడన్, ఫ్రాన్స్, జర్మనీ:** స్వీడన్‌లో ప్రజలు ఉచిత విద్య, ఆరోగ్య సంరక్షణను కూడా పొందుతారు. అందుకే ప్రభుత్వానికి 50% పన్ను చెల్లించాలి. అయితే నెదర్లాండ్స్‌లో పన్ను 49%. ఫ్రాన్స్, జర్మనీలలో పన్ను 45%.

## సైబర్ మోసాలతో భద్రం



ఇటీవలికాలంలో సైబర్ మోసాలబారినపడి ఎందరో నష్టపోతున్నారు. చదువురాని అమాయకుల సంగతి అటుంచితే.. ఉన్నత విద్యావంతులుసైతం సైబర్ నేరగాళ్ల వలలో పడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. మరి నిపుణులు సూచిస్తున్న జాగ్రత్త లేంటో తెలుసా? మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను ఎవరికోగా పంచుకోవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు చెప్పాల్సి వస్తే.. సదరు లావాదేవీ పూర్తయిన వెంటనే కొత్త పాస్‌వర్డ్‌ను మార్చుకోవాలి. అత్యంత క్లిష్టతరంగా, ఎవరి ఊహలకు అందనివిధంగా ఈ పాస్‌వర్డ్ నిర్మాణం ఉంటే మంచిది. డిక్షనరీ వర్డ్‌ను వాడటం వల్ల పాస్‌వర్డ్‌లను సైబర్ మోసగాళ్లు ఊహించే వీలున్నది. మాతృ భాషకు చెందిన అక్షరాలు లేదా మీకు మాత్రమే తెలిసిన తేదీలు, రకరకాల చిహ్నాలను పెట్టుకోవాలి. అప్పుడే దీ కోడింగ్‌కు కష్టమవుతుంది. ప్రతి 3 లేదా 6 నెలలకోసారి పాస్‌వర్డ్‌లను మార్చేస్తే ఉత్తమం. సుదీర్ఘకాలంపాటు ఒకే పాస్‌వర్డ్‌ను వాడటం వల్ల సైబర్ మోసగాళ్లబారినపడే ప్రమాదం పొంచి ఉంటుంది. కనీసం 16 అక్షరాలతో పాస్‌వర్డ్ ఉండాలి. పాస్‌వర్డ్ ఎంత పెద్దదైతే దాన్ని కనిపెట్టడం మోసగాళ్లకు అంత కష్టమవుతుంది. ఉచిత వైఫైలను వాడరాదు. ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, హోటళ్లలో ఫ్రీగా వస్తుందని ఉపయోగిస్తే మీ ఇంటర్నెట్ బ్రౌజింగ్ ఇతరులకు తెలిసే వీలున్నది. అలాగే ఈ సమయంలో ఆర్థిక లావాదేవీలను అస్సలు జరుపవద్దు. దీనివల్ల మన పిన్ నెంబర్లను హ్యాకర్లు సులభంగా పసిగట్టగలరు. పాస్‌వర్డ్‌లను మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవద్దు. ఫోన్ హ్యాక్ అయినప్పుడు అందులోని విలువైన డాటా కూడా దొంగతనానికి గురవుతుంది.

## వెండికి విపరీతంగా పెరుగుతున్న డిమాండ్..

# దూసుకెళ్తున్న ధర! కారణాలు ఏంటంటే..?




ప్రపంచంలోని ఆర్థిక అనిశ్చితి, కరెన్సీ హెచ్చుతగ్గులు, గ్రీన్ ఎనర్జీ పరివర్తన వంటి కారణాల వల్ల వెండి ధరలు పెరుగుతున్నాయి. సౌరశక్తి, ఇవి, ఇతర పరిశ్రమలలో వెండి డిమాండ్ పెరుగుదల, భారతదేశంలో లలో పెరుగుతున్న ఆసక్తితో 2025 నాటికి వెండి మంచి పెట్టుబడిగా మారే అవకాశం ఉంది. కొనసాగుతున్న ఆర్థిక అనిశ్చితి, కరెన్సీ హెచ్చుతగ్గులు, ప్రపంచ గ్రీన్ ఎనర్జీ పరివర్తన మధ్య వెండి మంచి పెట్టుబడి వస్తువుగా మారింది. విలువైన లోహంగా కాకుండా అధిక డిమాండ్ ఉన్న పారిశ్రామిక వస్తువుగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ధరలు పెరగడం, భారతదేశంలో లు ప్రజాదరణ పొందడంతో వెండి 2025లో స్మార్ట్ పోర్ట్‌ఫోలియో అదనంగా ఉండవచ్చు. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు పారిశ్రామిక ఎలక్ట్రానిక్స్‌లో దాని కీలక పాత్ర కారణంగా 2025లో ప్రపంచ వెండి డిమాండ్ 1.2 బిలియన్ ఔన్సులను మించిపోతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా వెండి జూలై 2025 నాటికి 18 శాతం పెరిగి 10 గ్రాములకు 2,700 వద్ద ట్రేడవుతోంది. ఇండియాలో కిలోకు రూ.90,000 మార్కును దాటింది. గతేడాదితో పోల్చుకుంటే 20 శాతం పెరిగింది. %ఖీn%లు, స్వల్పకాలిక బంగారు రాబడి వంటి అనేక సాంప్రదాయ పెట్టుబడి సాధనాలను అధిగమిస్తుంది.

**వెండి ధర పెరగడానికి కారణమేమిటి?**

**1. క్లీన్ ఎనర్జీ ప్రోత్సాహం**

భారత్ ప్రతిష్ఠాత్మక పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు 2030 నాటికి 500 % శిలాజేతర ఇంధన సామర్థ్యం సౌర మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు అవసరం ఇందుకోసం వెండి ఒక ప్రధాన పదార్థం. ప్రతి సోలార్ ప్యానెల్ 15-20 గ్రాముల వెండిని ఉపయోగిస్తుంది, పునరుత్పాదక, సెమీకండక్టర్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ పథకాలతో పాటు డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.

**2. భారతదేశంలో స్వీకరణ**

నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం.. భారతదేశం 2030 నాటికి ప్రైవేట్ వాహనాలలో 30 శాతం %ఇు% వ్యాప్తిని లక్ష్యంగా పెట్టుకుంది. లు అంతర్గత దహన వాహనాల కంటే 2-3 రెట్లు ఎక్కువ వెండిని ఉపయోగిస్తాయి, ముఖ్యంగా కనెక్టర్లు, నియంత్రణ వ్యవస్థలలో. ఇది దేశీయ పారిశ్రామిక వెండి వినియోగాన్ని గణనీయంగా పెంచుతుంది.

**3. ద్రవ్యోల్బణం, రూపాయి బలహీనతకు వ్యతిరేకంగా ఒక హెడ్జ్**

దేశీయ ద్రవ్యోల్బణం సగటున 5 శాతం కంటే ఎక్కువగా ఉండటం, రూపాయి విలువ డాలర్‌కు రూ.84 దగ్గర ఉండటంతో వెండి కొనుగోలు శక్తి క్షీణత, కరెన్సీ తరుగుదల రెండింటికీ వ్యతిరేకంగా ఒక హెడ్జ్‌ను అందిస్తుంది. బంగారంలా కాకుండా, వెండి పారిశ్రామిక ప్రయోజనం నుండి కూడా ప్రయోజనం పొందుతుంది, ఇది ద్వంద్వ పెరుగుదల సామర్థ్యాన్ని అందిస్తుంది.

**4. పరిమిత దేశీయ సరఫరా**

భారతదేశం తన వెండి అవసరాలలో 60 శాతం కంటే ఎక్కువ దిగుమతి చేసుకుంటుంది. ఇది ప్రపంచ సరఫరా-డిమాండ్ మార్పులకు అత్యంత సున్నితంగా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ ఉత్పత్తి స్తబ్దుగా ఉండటం, పారిశ్రామిక డిమాండ్ వృద్ధి చెందడంతో, ధరలు మధ్యస్థ కాలంలో స్థిరంగా లేదా పైకి వెళ్తాయని భావిస్తున్నారు.

**పెట్టుబడి మార్గాలు**

**సిల్వర్ ఇటిఎఫ్‌లు:** 2022లో ప్రవేశపెట్టబడిన వీటికి ఆదరణ పెరుగుతోంది. భారతీయ సిల్వర్ ఇటిఎఫ్‌లలో నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు 70 శాతం కంటే ఎక్కువ పెరిగాయి.

**సిల్వర్ ఫ్యూచర్స్ :** సిల్వర్, సిల్వర్ మినీ కాంట్రాక్టులు అధిక లిక్విడిటీని అందిస్తాయి. గత సంవత్సరంలో ట్రేడింగ్ వాల్యూమ్‌లు 35 శాతం పెరిగాయి. ఇది స్వల్ప నుండి మధ్యస్థ కాలానికి వెండి ధర కదలికపై పెట్టుబడిదారుల ఆసక్తిని ప్రతిబింబిస్తుంది.

**డిజిటల్ సిల్వర్ :** ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అందించబడుతుంది, ముఖ్యంగా యువ పెట్టుబడిదారులకు పాక్షిక యాజమాన్యం, కొనుగోలు/అమ్మకాల సౌలభ్యాన్ని అనుమతిస్తుంది.

**భౌతిక వెండి:** నాణేలు, బార్‌లు, ఆభరణాలు ఇప్పటికీ సాంస్కృతిక విలువను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా అక్షయ తృతీయ, ధంతేరాస్, వివాహాల సమయంలో భౌతిక వెండిని ఎక్కువగా కొంటూ ఉంటారు.

**సంభావ్య సావరిన్ సిల్వర్ బాండ్లు:** సావరిన్ గోల్డ్ బాండ్స్ తరహాలో ప్రవేశపెడితే, అవి ధర పెరుగుదల, పన్ను ప్రయోజనాలతో పాటు ఆకర్షణీయమైన స్థిర రాబడిని అందించగలవు.

## రూ.11,999కే ల్యాప్‌టాప్.. అమెజాన్ ఫ్రీడమ్ సేల్‌లో అదిరిపోయే ఆఫర్స్..




అమెజాన్‌లో సేల్‌లో, లెనోవా, ఏసర్, డెల్ వంటి బ్రాండ్‌ల ల్యాప్‌టాప్‌లపై భారీ డిస్కౌంట్లు లభిస్తున్నాయి. బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మీరు అదనపు డిస్కౌంట్ పొందుతారు. ఈ సేల్‌లో అతితక్కువ ధరకే అందుబాటులో ఉన్న ల్యాప్‌టాప్‌ల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.. అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్‌లో అదిరిపోయే ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి. ఫోన్లు సహా వివిధ ఉత్పత్తులపై బంపర్ డిస్కౌంట్స్ ఉన్నాయి. ఇక ల్యాప్‌టాప్‌లు అతి తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయి. లెనోవా, ఏసర్, డెల్ వంటి అనేక పెద్ద బ్రాండ్‌ల ల్యాప్‌టాప్‌లను ఈ సేల్‌లో చాలా తక్కువ ధరకే మీ సొంతం చేసుకోవచ్చు. కానీ మీరు సేల్ సమయంలో షాపింగ్ చేసేటప్పుడు అదనపు డిస్కౌంట్ లభించాలంటే..ఎక్స్ఛేంజ్ లేదా బ్యాంక్ కార్డులను ఉపయోగించాలి. అమెజాన్ సేల్‌లో మీరు ఎస్బీఐ బ్యాంక్ కార్డ్‌తో చెల్లిస్తే.. మీకు 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది.

**డెల్ ఇన్‌స్పైరాన్ 3535..**

16జీబీ RAM, 15.6 ఇంచెస్ డిస్‌ప్లేతో వచ్చే ఈ ల్యాప్‌టాప్‌పై 17 శాతం డిస్కౌంట్ లభిస్తోంది. 512జీబీ SSD స్టోరేజ్‌తో అమెజాన్ సేల్‌లో రూ.39,990కి అందుబాటులో ఉంది. ఈ ల్యాప్‌టాప్ ఫీచర్ల గురించి చెప్పాలంటే.. 120 Hz రిఫ్రెష్ రేట్, విండోస్ 11, ఏఎమ్ & Ryzen 5-7530 ప్రాసెసర్‌తో వస్తుంది.

**లెనోవా స్మార్ట్‌ఛాయిస్ ఐడియాప్యాడ్ స్లిమ్ 3**

ఈ లెనోవా ల్యాప్‌టాప్‌ను సేల్‌లో 31 శాతం తగ్గింపుతో మీ సొంతం చేసుకోవచ్చు. రూ. 61,990కే ఇది అందుబాటులో ఉంది. ఫీచర్ల గురించి చెప్పాలంటే.. ఈ ల్యాప్‌టాప్ ఇంటెల్ కోర్ 7 ప్రాసెసర్, 16జీబీ RAM, 512జీబీ SSD స్టోరేజ్, విండోస్ 11, బ్యాక్‌లిట్ కీబోర్డ్‌తో వస్తుంది.

**ఏసర్ ఆస్పైర్ లైట్..**


ఈ ఏసర్ ల్యాప్‌టాప్ 512జీబీ స్టోరేజ్, 8జీబీ , 15.6 ఇంచెస్ ఫుల్ హెచ్‌డీ రిజల్యూషన్ డిస్‌ప్లే, విండోస్ 11 హోమ్, ఏఎమ్‌డీ Ryzen 3 7330U ప్రాసెసర్‌తో వస్తుంది. ఈ సేల్‌లో ఈ ల్యాప్‌టాప్‌పై 44 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. డిస్కౌంట్ తర్వాత రూ. 26,990కే అందుబాటులో ఉంది.

**జియో బుక్ 11..**

జియో బ్రాండ్ యొక్క అత్యంత సరసమైన ల్యాప్‌టాప్ కూడా 52శాతం తగ్గింపు తర్వాత రూ. 11,999కే వస్తుంది. ఫీచర్ల గురించి మాట్లాడుకుంటే.. ఈ ఆండ్రాయిడ్ 4జీ ల్యాప్‌టాప్ మీడియాటెక్ 8788 ఆక్టా కోర్ ప్రాసెసర్, 4జీబీ RAM 64జీబీ స్టోరేజ్, డ్యూయల్ బ్యాండ్ వైఫై వంటి ఫీచర్లతో వస్తుంది. మీరు ల్యాప్‌టాప్ కొనాలని చూస్తూ ఉంటే ఈ సేల్‌లో తక్కువ ధరకే మీ సొంతం చేసుకోండి.

## మధ్య తరతి నుంచి వ్యాపార ప్రపంచానికి

# రాణిగా ఎదిగిన నీతా అంబానీ గురించి మీకు తెలుసా..?



ఒబెరాయ్ హోటల్ చైన్‌కు బాధ్యత వహించే ఈస్ట్ ఇండియా హోటల్స్ బోర్డులో చేరడం ద్వారా నీతా అంబానీ వ్యాపార ప్రపంచంలో తన స్థానాన్ని సంపాదించుకున్నారు. దీనితో ఆమె రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో మొదటి మహిళా బోర్డు సభ్యురాలు నిలిచింది.. నృత్య ఉపాధ్యాయురాలి నుండి వ్యాపార ప్రపంచానికి అడుగు పెట్టిన గుజరాతీ అమ్మాయి నీతా అంబానీ.. నేడు ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ సామాజిక కార్యకర్తలలో ఒకరిగా మారారు. నీతా అంబానీ ముంబైలోని ఒక మధ్యతరగతి గుజరాతీ కుటుంబంలో జన్మించారు. ఆమె తండ్రి రవీంద్రభాయ్ దలాల్ , బిర్లా గ్రూప్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్, ఆమె తల్లి పూర్ణిమా దలాల్. ప్రఖ్యాత గుజరాతీ జానపద నృత్యకారిణి. నీతా బాల్యం 12 మంది తోబుట్టువులతో కూడిన ఉమ్మడి కుటుంబంలో గడిచింది. అక్కడ సంస్కృతి, సంప్రదాయాలకు విలువ ఉంది. బాల్యం నుండి నీతాకు భరతనాట్య శాస్త్రీయ నృత్యం, ముఖ్యంగా భరతనాట్యం పట్ల తీవ్రమైన ఆసక్తి ఉంది. ఆమె తల్లి తనకు 8 సంవత్సరాల వయసులో నృత్యం నేర్పించడం ప్రారంభించింది. నీతా ఆ కళలో ప్రావీణ్యం సంపాదించింది. నీతాకు చిన్నప్పటి నుంచీ నృత్యంపై ఆసక్తి ఉంది. ఆమె 6 సంవత్సరాల వయస్సులో భరతనాట్య నృత్యకారిణిగా శిక్షణ ప్రారంభించింది. నీతా తన 20 సంవత్సరాల వయస్సు వరకు నృత్యంపై తన మక్కువను కొనసాగించింది. ఆమె ముంబైలోని నర్సీ మోంజీ కళాశాల నుండి వాణిజ్యంలో పట్టభద్రురాలైంది. తరువాత ఆమె నృత్య ఉపాధ్యాయురాలిగా మారింది. ముఖేష్ అంబానీ తండ్రి ధీరూభాయ్ అంబానీ మొదట నీతాను ఒక నృత్య కార్యక్రమంలో కలిశారు. ఆ తర్వాత ఆయన తన కొడుకుతో పెళ్లి ప్రపోజ్ చేశారు. కానీ నీతా తాను బోధన కొనసాగించగలిగితేనే ముఖేష్‌ను పెళ్లి చేసుకుంటానని బదులిచ్చారు. ముఖేష్ అంబానీ 1985లో నీతాను వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు పిల్లలు ఆకాష్ అంబానీ, ఇషా అంబానీ, అనంత్ అంబానీ ఉన్నారు. నీతా అంబానీ ఒక మధ్యతరగతి కుటుంబం నుండి ప్రపంచంలోని అత్యంత సంపన్నమైన, అత్యంత ప్రభావవంతమైన కుటుంబాలలో భాగమైంది.

**బిజినెస్:**

ఆమె బోధన ఆపేయాల్సి వచ్చినప్పటికీ ఆమె వ్యాపారంలో చురుకుగా కొనసాగింది. ఆమె సమీప గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలను నిర్వహించాలనుకుంది. చివరికి ఆమె జామ్‌నగర్ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలను నిర్వహించడంలో పాలుపంచుకుంది. 2003లో స్థాపించిన ధీరూభాయ్ అంబానీ ఫౌండేషన్ స్కూల్‌కు నీతా అంబానీ చైర్‌పర్సన్. ఇప్పుడు ఆమె భారతదేశంలోని అతిపెద్ద సంస్థ అయిన రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్.

**కెరీర్:**

ఒబెరాయ్ హోటల్ చైన్‌కు బాధ్యత వహించే ఈస్ట్ ఇండియా హోటల్స్ బోర్డులో చేరడం ద్వారా నీతా అంబానీ వ్యాపార ప్రపంచంలో తన స్థానాన్ని సంపాదించుకున్నారు. దీనితో ఆమె రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో మొదటి మహిళా బోర్డు సభ్యురాలిగా నిలిచింది. నీతా అంబానీ అతిపెద్ద పెట్టుబడులలో ఒకటి ముంబై ఇండియన్స్ ఐపీఎల్ క్రికెట్ జట్టుకు ఆమె కో ఓనర్ షిప్. ముంబై ఇండియన్స్ 5 సార్లు ఐపీఎల్ గెలుచుకుంది. దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించడానికి నీతా ఫుట్‌బాల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ లిమిటెడ్‌ను స్థాపించింది. దేశంలో అమెచ్యూర్ క్రీడల అభివృద్ధికి సంబంధించిన చొరవలకు ఆమె ప్రాముఖ్యత ఇచ్చింది.

**గౌరవాలు, అవార్డులు:**

2017లో భారత రాష్ట్రపతి నుండి నీతా అంబానీ రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ అవార్డును అందుకున్నారు. ఆమె టైమ్స్ ఆఫ్ ఇండియా ఉత్తమ కార్పొరేట్ సపోర్టర్ ఆఫ్ స్పోర్ట్స్ అవార్డును కూడా గెలుచుకుంది. ఫోర్బ్స్ అత్యంత విజయవంతమైన మహిళా వ్యాపార నాయకుల జాబితాలో నీతా అంబానీ కూడా చోటు సంపాదించారు. ఆమె ఇండియా టుడే 50 మంది గొప్ప, అత్యంత శక్తివంతమైన వ్యక్తుల జాబితాలో కూడా భాగం.

**IOC సభ్యత్వం:**

జూన్ 4, 2016న నీతా అంబానీ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (IOC) లో కూడా చేరారు. దీనితో, నీతా అంబానీ కి ఎన్నికైన మొదటి భారతీయ మహిళగా నిలిచారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com